# క్రైమ్ మిర్రర్
THE
Voice of Anti Corruption

హైదరాబాద్
18-7-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 116

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# శివచరణ్ పదవి ఉండేనా?

జాతీయ స్థాయికి వెళ్లిన ఎల్బీనగర్ పంచాయితీ

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ముప్పు?



## కాంగ్రెస్ బీసీ నేతలపై నోరు జారిన శివచరణ్ రెడ్డి

దానికి మరింత ఆజ్యం పోసిన తండ్రి ప్రభాకర్ రెడ్డి

మధుయాష్కీ సహా భగ్గుమన్న కాంగ్రెస్ బీసీ నేతలు

శివచరణ్ రెడ్డి క్షమాపణ చెప్పినా ముగిసిపోని వివాదం

“ నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందంటారు.. నోరుంది కదా అని .. ఏది పడితే అది మాట్లాడితే పర్యవసానాలు కూడా అదే స్థాయిలో ఉంటాయి. తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి విషయంలో ప్రస్తుతం అదే జరుగుతోంది. రాష్ట్రంలోని రెండు ప్రధానమైన బీసీ కులాలపై ఆయన నోరు పారేసుకోగా.. ఆయన తండ్రి, టీపీసీసీ కార్యదర్శి హోదా కలిగిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి 'అంతకుమించి' అన్నట్లుగా మాట్లాడి అగ్నికి ఆజ్యం పోశారు. చివరికి ఇది శివచరణ్ రెడ్డి పదవికే ఎసరు తెచ్చే పరిస్థితి నెలకొంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** రాజకీయాల్లో ఏ నేత అయినా రాణించాలంటే.. తన పరిధిలోని ప్రజలందరినీ తనవారుగా భావించాలి. కుల, మత బేధం లేకుండా వారికి అన్నివేళలా అండగా నిలిచి వారి కష్టసుఖాల్లో నేనున్నాననే భరోసా ఇవ్వాలి.

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణలో పెరిగిన విద్యుత్ వినియోగం!

గత ఏడాదితో పోల్చితే రికార్డు స్థాయిలో పెరిగిన వైనం

వ్యవసాయ పంపుసెట్లే కారణం

అదనంగా కొని సరఫరా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయంలో మోటార్ల వినియోగం పెరిగింది. మరోవైపు సాధారణ విద్యుత్ వినియోగం కూడా

- మిగతా 2వ పేజీలో

# నాయకుడి కోసం వేట!



తెలంగాణలో చరిష్మ ఉన్న నాయకత్వం అవసరం

వ్యూహరచనలో భారతీయ

తెలంగాణ పై బిజెపి ఫుల్ ఫోకస్ పెట్టింది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని భావిస్తోంది. తరువాత తమ తదుపరి టార్గెట్ తెలంగాణ అని తేల్చి చెప్పింది. అయితే అది అంత సులువు కాదు. తెలంగాణలో బిజెపి బలం పెరుగుతోంది తప్ప.. ఆ పార్టీకి విజయతీరాలకు చేర్చే నాయకుడు లేకపోవడం లోటు. కిషన్ రెడ్డి లాంటి మృదుస్వభావి రాష్ట్రస్థాయిలో సమన్వయం చేసుకోవడం చాలా కష్టం.



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** బండి సంజయ్, లక్ష్మణ్ లాంటి నేతలు దూకుడుగా వ్యవహరిస్తున్నా తెలంగాణలో అధికారంలోకి వచ్చే మైలేజ్ తేలేకపోతున్నారు. అందుకే ఇప్పుడు అర్జెంటుగా తెలంగాణ బిజెపికి ఒక మాస్ లీడర్ కావాలి. నిజంగా పార్టీకి అదే లోటు.

**కాంగ్రెస్ కు రేవంత్..**

అధికార కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే పరిస్థితిలో ఉండేది. 2014లో తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ప్రజలను ఓట్లు అడిగింది. కానీ ప్రజలు స్పందించక పోవడానికి

- మిగతా 2వ పేజీలో



# తెలంగాణలో కొత్త పింఛన్లు!

ఆగస్టు 15 నుంచి అందించేందుకు ఏర్పాట్లు

దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ప్రభుత్వం

పారదర్శకంగా ఎంపిక చేయాలని మంత్రి సీతక్క ఆదేశం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో కొత్త పింఛన్ల సందడి మొదలైంది. ఆగస్టు 15 నుంచి కొత్త పింఛన్లు పంపిణీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చింది. ప్రధానంగా ఒంటరి మహిళలు, వితంతువులకు కొత్త పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

2లో



# ఎట్టకేలకు న్యాయం గెలిచింది!

సార్వాల దాడి కేసులో కోర్టు సంచలన తీర్పు

కోనేరు కోనప్ప సోదరుడికి జైలు శిక్ష

మరో 8 మందికి సైతం

2లో

# సరూర్ నగర్ సంగ్రామం!

యువ సంగ్రామ సభకు గులాబీ పార్టీ సిద్ధం

అనుమతుల్లో ఎడతెగని జాప్యం

కోర్టుకు బిఆర్ఎస్ లీగల్ టీం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో గులాబీ పార్టీ స్పీడ్ పెంచుతోంది. సరూర్ నగర్ స్టేడియం వేదికగా కేటీఆర్ యువ సంగ్రామ సభకు భారీగా ప్లాన్ చేస్తున్నారు. ఈ నెల 18న తలపెట్టిన ఈ సభకు పోలీసులు, అధికార యంత్రాంగం ఇంతవరకు అనుమతి ఇవ్వలేదు.




3లో



# వైసీపీకి పెద్దిరెడ్డి గుడ్ బై!

జగన్ వైఖరితో విభేదాలు

పార్టీలో జరుగుతున్న పరిస్థితులపై అసంతృప్తి

ఫ్యామిలీతో సహా బయటకు?!

**క్రైమ్ మిర్రర్,, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్ లు తగులుతున్నాయి. అయితే తాజాగా ఓ సీనియర్ నేత పార్టీకి గుడ్ బై చెప్పేందుకు



# జగన్ కోసం కపిల్ సాహు!

## వైసీపీకి విజయ్ వ్యూహకర్త సేవలు

కీలక దశకు చర్చలు

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొత్త రాజకీయ వ్యూహకర్త వచ్చారా? ఐ ప్యాక్ టీం సేవలు ఇక ముగిసినట్టేనా? రుషిరాజ్ సింగ్ సేవలు ఇక లేనట్టేనా? ఏపీ పొలిటికల్ సర్కిల్స్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఏపీలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. 2029 ఎన్నికలకు అధికార ప్రతిపక్షాలు ఇప్పటినుంచే కసరత్తు ప్రారంభించాయి. వ్యూహాలు సిద్ధం చేస్తున్నాయి. అయితే ఈసారి ఎలాగైనా అధికారంలోకి వచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

# తెలంగాణలో పెరిగిన విద్యుత్ వినియోగం!



పెరుగుతూ వస్తోంది. అందుకే తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ కొని ప్రజలకు సరఫరా చేయాల్సి వస్తోంది. సరిగ్గా నేల వ్యవధిలోనే రోజువారి వినియోగం 10 కోట్ల యూనిట్లు పెరిగి కొత్త రికార్డు నమోదయింది. గత నెల 14న 20.35 కోట్ల యూనిట్ల వినియోగం ఉంటే.. ఈనెల 14 నాటికి 30.90 కోట్ల యూనిట్లకు చేరుకుంది. సరిగ్గా ఏడాది కిందట అంటే 2025 జూలై 14న 28 పాయింట్ 60 కోట్ల యూనిట్ల వినియోగం ఉండేది. ఆ లెక్కన చూసిన ఈ ఏడాది అధికంగా విద్యుత్తు వినియోగించినట్లు అవుతోంది.

**వర్షాకాలంలో తగ్గుముఖం..**

సాధారణంగా వర్షాకాలంలో వ్యవసాయ విద్యుత్ వినియోగం కొంత తగ్గుముఖం పట్టడం అనేది సహజం. కానీ ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఉంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పూర్తిగా వ్యవసాయ బోర్లపై ఆధారపడుతున్నారు. ఇంకో వైపు తీవ్ర ఉక్క పోత, అధిక తేమ కారణంగా గృహ, వాణిజ్య, పారిశ్రామిక, ఐటి సేవా రంగ సంస్థలు, ఆసుపత్రులు, విద్యాసం స్థల్లో విద్యుత్ వినియోగం అధికంగా పెరిగింది. ఎయిర్ కండిషనర్లు, కూలర్లు, ఫ్యాన్ల వీడియో కం కూడా గణనీయంగా పెరిగింది. అందుకే విద్యుత్ డిమాండ్ పైకి వెళ్తోంది.

**హైదరాబాదులో సైతం..**

భాగ్యనగరంలో సైతం విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. 2025లో 95.77 కోట్ల యూనిట్లు ఉంటే.. ఈ ఏడాది అదే కాలంలో 107.94 కోట్ల యూనిట్లకు పెరిగింది అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం అనేది కత్తి మీద సాముగా మారుతుంది. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో వ్యవసాయ విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. వ్యవసాయానికి తప్పకుండా విద్యుత్ సరఫరా చేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ సమస్యల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు విపక్షాలు చేయని ప్రయత్నం అంటూ లేదు. అందుకే రేవంత్ సర్కార్ చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా సరఫరాను మెరుగు పరుస్తోంది. ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసే ప్రయత్నాల్లో ఉంది.

# తెలంగాణలో కొత్త పింఛన్లు!

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్త పింఛన్ల పంపిణీని ప్రారంభించినట్లు ఆమె వెల్లడించారు. ములుగు జిల్లా పర్యటన సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన, కుటుంబ ఆధారం లేక ఒంటరిగా జీవిస్తున్న మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని భావిస్తుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కొత్త పింఛన్ల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరగాలని ఈ సందర్భంగా అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి.. నిజమైన అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని సూచించారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేదా అవకతవకలకు తావు లేకుండా పింఛన్ లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాలని ఆదేశించారు.

**అనర్హుల పింఛన్ల తొలగింపు..**

మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అనర్హులు పింఛన్లు పొందుతున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే గుర్తించింది. వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా ఏకంగా 1.28 లక్షల మందికి పెన్షన్లు కట్ చేస్తూ సంచల నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా చనిపోయిన వారు, ప్రస్తుతం గ్రామాల్లో అందుబాటులో లేని వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రులు, ఐదు ఎకరాలకు పైగా వ్యవసాయ భూమి ఉన్నవారు, ఆదాయపు పన్ను చెల్లించేవారిని అనర్హులుగా తేల్చింది. అయితే ఇలా తొలగించిన పెన్షన్ల స్థానంలో భారీగా కొత్త పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కొత్తగా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఇదే విషయాన్ని ప్రకటించారు మంత్రి సీతక్క. పారదర్శకంగా కొత్త పింఛన్ల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని చూస్తోంది ప్రభుత్వం.

**వెరిఫికేషన్ లో గుర్తింపు..**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించాలన్నది రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యం. అదే సమయంలో అనర్హులకు వెంటనే పెన్షన్లు రద్దు చేయాలని భావించి ఇప్పటికే సమగ్ర పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టింది. ఈ వెరిఫికేషన్ లో భారీగా అనర్హులు పెన్షన్లు పొందుతున్నట్లు గుర్తించింది. తొలగింపు ప్రక్రియ కూడా చేపట్టింది. దీంతో రాష్ట్ర ఖజానాకు భారీగా భారం తగ్గింది. అయితే ఆగస్టు 15 నుంచి కొత్త పింఛన్లు అందించాలని నిర్ణయించడంతో తెలంగాణ వ్యాప్తంగా సందడి మొదలైంది. ప్రధానంగా వితంతువులు, ఒంటరి మహిళలు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుంటున్నారు. చాలా రోజుల తర్వాత కొత్త పింఛన్లు మంజూరవుతుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నాయకుడి కోసం వేట!

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కారణం నాయకత్వ లోపం. 2018 ఎన్నికల్లో రెండోసారి కూడా ఓట్లను అర్థించింది. సరైన నాయకత్వం లేక కాంగ్రెస్ వైపు మొగ్గు చూపలేదు తెలంగాణ ప్రజలు. అటువంటి సమయంలోనే కాంగ్రెస్ బాధ్యతలు స్వీకరించారు రేవంత్ రెడ్డి. ఆ పార్టీ శ్రేణుల్లో జవసత్వాలు నింపి తన దూకుడుతో, తన వాగ్దాటితో అధికార గులాబీ పార్టీని ఢీకొట్టారు. దానిని ప్రజలు స్వీకరించారు. అందుకే 2023 ఎన్నికల్లో గెలిపించారు.

**గులాబీ పార్టీకి..**

గులాబీ పార్టీకి సరైన నాయకత్వం ఉంది. కెసిఆర్ నాయకత్వం ఆ పార్టీకి అదనపు బలం. ఆ పై కేటీఆర్, హరీష్ రావు మూల స్తంభాలుగా ఉన్నారు. ఆ పార్టీ ఇప్పటికీ బలంగా ఉనికి చాటుకోవడం వెనుక ఆ నాయకత్వం ఉంది. మరోసారి తెలంగాణలో అధికారంలోకి వస్తామన్న దూకుడు కనబరుస్తోంది ఆ నాయకత్వం. కానీ భారతీయ జనతా పార్టీలో మాత్రం



నాయకత్వం జోష్ లేదు. సరిగ్గా బండి సంజయ్ రూపంలో బలమైన నాయకత్వం దొరుకుతున్న తరుణంలో.. భారతీయ జనతా పార్టీ తీసుకున్న నిర్ణయం ఆ పార్టీకి శాపంగా మారింది. బలమైన నాయకత్వం దొరికినట్టే దొరికిపోయింది.

**అత్యవసరం..**

ప్రస్తుతం తెలంగాణలో కేవలం 30 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాత్రమే భారతీయ జనతా పార్టీ బలంగా ఉంది. మిగతా చోట్ల మోడీ చరిష్మా మాత్రమే కనిపిస్తోంది. ఈ బలంతో, ఈ నాయకత్వంతో తెలంగాణలో అధికారంలోకి రావడం అనేది అంత సులువు కాదు. ఇంకా రెండున్నర సంవత్సరాలు మాత్రమే ఉంది. బిజెపి అధికారంలోకి రావాలంటే కచ్చితంగా బలమైన నాయకత్వానికి జై కొట్టాల్సిన అవసరం ఉంది. బిజెపి అధికారంలోకి వస్తున్న ప్రతి రాష్ట్రంలో బలమైన నాయకత్వంతో, చరిష్మ ఉన్న నాయకత్వానికి బాధ్యతలు అప్పగించడం ద్వారానే అధికారం సాధ్యమైంది. ఇప్పుడు కూడా తెలంగాణలో ఆ పార్టీకి బలమైన నాయకత్వం అవసరం. ఆ నాయకత్వం సమకూరిన నాడే వచ్చే ఎన్నికల్లో గెలుపు అనేది ఖాయం. ఇక తేల్చుకోవాల్సింది బిజెపి హై కమాండ్.

# శివచరణ్ పదవి ఉండేనా?



అలాంటివారినే ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుంటారు. తమ కులం వాడా? కాదా? అని ఎవరూ చూడరు. తమకు కష్టాల్లో అండగా ఉంటే చాలనుకుంటారు. కానీ, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి స్టైలే సపరేటు. తండ్రి పలుకుబడి వల్ల వచ్చిన పదవి కావడంతో తనకు అడ్డే లేదన్నట్లుగా వ్యవహరిస్తుంటారనే ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. పార్టీ పదవులు పరంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడే అయినా.. ఆయన దృష్టి మాత్రం ఎప్పుడూ ఎల్బీనగర్ శాసనసభ నియోజకవర్గంపైనే ఉంటుంది. ఆ నియోజకవర్గంలో స్థానికుడైన శివచరణ్ రెడ్డి.. తనకు తెలియకుండా ఎల్బీనగర్లో ఎవరినీ ఏమీ చేయనివ్వడన్న టాక్ ఉంది. దీంతో సహజంగానే పార్టీలో ఆయనకు శత్రువులు పెరిగిపోయారు. కాగా, ఇటీవల యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి ట్రస్టు బోర్డును ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. బోర్డు సభ్యులను నియమించింది. ఇందులో భాగంగా ఎల్బీనగర్ కు చెందిన ఈశ్వరమ్మ యాదవ్ కు కూడా ట్రస్టు బోర్డు సభ్యురాలిగా నియమించింది.

**ఫ్లెక్సీలో ఫొటో లేదని వివాదం..**

ఈశ్వరమ్మ యాదవ్ ఇటీవల తన పదవీ ప్రమాణం సందర్భంగా స్థానికంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించారు. అయితే ఆ ఫ్లెక్సీల్లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడినైన తన ఫొటో, తన తండ్రి ఫొటో పెట్టలేదని ఆగ్రహానికి గురైన శివచరణ్ రెడ్డి.. ఈశ్వరమ్మ యాదవ్ కు ఫోన్ చేసి అనుచిత వ్యాఖ్యలు చేశారు. యాదవ, గౌడ్ కులాలను ఉద్దేశించి ఇష్టానుసారంగా మాట్లాడారు. దీనిపై వివాదం రేగడంతో బీసీ సంఘాలు భగ్గుమన్నాయి. శివచరణ్ రెడ్డి ఇంటి ముట్టడికి సైతం ప్రయత్నించాయి. దీంతో బీసీ సంఘాల నాయకులపై శివచరణ్ రెడ్డి అనుచరులు దాడికి సైతం దిగారు. దీంతో ఈ అంశాన్ని ఎల్బీ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జి మధుయాష్కిగౌడ్ సీరియస్ గా తీసుకున్నారు. శివచరణ్ రెడ్డి, ఆయన తండ్రి జక్కిడి ప్రభాకర్ రెడ్డిపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. మరోవైపు శివచరణ్ రెడ్డిని పదవి నుంచి తొలగించాలన్న డిమాండ్లు కూడా వస్తున్నాయి. చివరికి తాను బీసీలను అవమానించలేదని, తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని శివచరణ్ రెడ్డి అంటున్నారు. అంతేకాదు.. బీసీలకు క్షమాపణ కూడా చెప్పారు. అయితే అప్పటికే జరగాల్సిందంతా జరిగిపోయింది. శివచరణ్ రెడ్డి వ్యవహారం జాతీయ యువజన కాంగ్రెస్ దాకా వెళ్లింది. వారు శివచరణ్ రెడ్డిని వివరణ కోరారు. అయితే ఆయన వివరణపై కమిషన్ సంతృప్తి చెందకపోతే.. వేటు తప్పదన్న అభిప్రాయాలు వినిస్తున్నాయి. దీంతో శివచరణ్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తును ఎలా కాపాడుకుంటారోనన్నది ఉత్కంఠగా మారింది.

# ఎట్టకేలకు న్యాయం గెలిచింది!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో అటవీ అధికారుల పై అమానుష దాడికి సంబంధించి కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన సార్సాల దాడి కేసులో ఎట్టకేలకు న్యాయం గెలిచింది. సుదీర్ఘంగా సాగిన విచారణ అనంతరం ఆదిలాబాద్ లోని ప్రత్యేక ఎస్సీ, ఎస్ టి కోర్టు ఈ కేసులో చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. అప్పటి బి ఆర్ ఎస్ జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, నాటి సిర్పూర్ కాజు నగర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సోదరుడు సహా 8 మందిని న్యాయస్థానం దోషులుగా తేల్చింది. ఆరు నెలల పాటు జైలు శిక్ష విధించింది. సరైన ఆధారాలు లేని కారణంగా ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో 29 మందిని కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది.

**ఏడేళ్ల కిందట..**

సరిగ్గా ఏడేళ్ల కిందట అంటే 2019 జూన్ లో కుమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ డివిజన్ పరిధిలోని సార్సాల అటవీ ప్రాంతంలో ఒక ఘోరం జరిగింది. అప్పటి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా.. మొక్కలు నాటేందుకు అటవీ భూమిని సిద్ధం చేశారు. ఫారెస్ట్ మహిళా రేంజర్ అధికారి అనిత తన సిబ్బందితో కలిసి అక్కడకు వెళ్లారు. అయితే ఆ భూమి తనదేనంటూ స్థానిక రైతులు, అధికార పార్టీకి చెందిన ముఖ్య నేత కోనేరు కృష్ణారావు ఆధ్వర్యంలోని అనుచరులు అటవీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రజా ప్రతినిధి స్వయంగా రెచ్చగొట్టడంతో గుంపుగా వచ్చిన అధికార పార్టీ శ్రేణులు అటవీశాఖ అధికారులపై కర్రలతో విచక్షణారహితంగా దాడులకు తెగబడ్డాయి. అప్పట్లో మహిళా రేంజర్ అనిత పై అమానుష దాడి జరిగింది. తీవ్ర అవమానకరమైన పదజాలంతో దూషిస్తూ.. కర్రలతో ఆమె చేతులు, తలపై బలంగా కొట్టారు. రక్త మోడుతున్న .. నొప్పితో అరుస్తున్న కనికరం చూపకుండా దాడిని కొనసాగించారు. పోలీసులు చూస్తుండగానే సాగిన ఈ దారుణ దృశ్యాలు అప్పట్లో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.

**సుదీర్ఘ న్యాయ పోరాటం..**

అప్పట్లో తీవ్ర గాయాల పాలైన మహిళా రేంజర్ అనిత తన వాంగ్మూలంలో కోనేరు కృష్ణ తనపై స్వయంగా దాడి చేసి.. జుట్టు పట్టి లాగేసారని కన్నీరు మున్నీరయ్యారు. అప్పట్లో తీవ్ర రాజకీయ ఒత్తిళ్లు, బాధితురాలిపైనే ఎదురు కేసులు పెట్టి వేధించే కుట్రలు కొనసాగించారు. బాధితురాలు అనిత మాత్రం న్యాయం కోసం గట్టిగా నిలబడ్డారు. ఈడేళ్లపాటు న్యాయస్థానంలో జరిగిన సుదీర్ఘ వాదనల అనంతరం.. ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, మహిళా అధికారి పై దాడికి తెగబడటం వంటి అభియోగాలను కోర్టులో రుజువు చేయగలిగారు. నిందితులందరికీ జైలు శిక్ష పడేలా చేశారు.

# వైసీపీకి పెద్దిరెడ్డి గుడ్ బై!

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధపడుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. గత కొంతకాలంగా ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు టాక్ నడిచింది. అయితే ఉన్నట్టుండి ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారన్న ప్రచారం పతాక స్థాయిలో ప్రారంభం అయింది. ఆయనే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. ఇటీవల ఆయన ఆయన చేసిన కామెంట్స్ కూడా అనుమానాలకు తావిస్తున్నాయి. తాను హుందా రాజకీయాలు చేస్తాను కానీ.. మాజీమంత్రి అంబటి రాంబాబుల వ్యాఖ్యానించను అంటూ కామెంట్స్ చేశారు. తద్వారా పార్టీలో జరుగుతున్న పరిణామాల విషయంలో ఎంత మాత్రం అనుకూలంగా లేనన్న సంకేతాలు పంపించారు.

**రాజశేఖర్ రెడ్డి సన్నిహిత నేత..**

వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి రాజకీయాలు చేసారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఆయనకు నల్లారి కుటుంబంతో పాటు నారా చంద్రబాబుతో రాజకీయ వైరం ఉంది. దశాబ్దాలుగా అది కొనసాగుతూ వస్తోంది. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా విభేదించారు పెద్దిరెడ్డి. అలా జగన్మోహన్ రెడ్డి వెంట అడుగులు వేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో బలమైన నేతలు ఉన్నారు కానీ.. పార్టీలో నెంబర్ 2 గా ఎదిగారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. జగన్మోహన్ రెడ్డి సైతం పెద్దిరెడ్డికి ఎనలేని ప్రాధాన్యమిచ్చారు. ఆయన కుమారుడు మూడుసార్లు రాజంపేట ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు.

**మారిన వైఖరి..**

అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైఖరిలో స్పష్టమైన మార్పు వచ్చినట్లు తెలుస్తోంది. మొన్నటి కూటమి ప్రభంజనంలో పెద్దిరెడ్డి ఫ్యామిలీ నిలబడింది. పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గెలిచారు. తంబాలపల్లి నుంచి ఆయన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి విజయం సాధించారు. మరోవైపు రాజంపేట నుంచి కుమారుడు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి మూడోసారి ఎంపీ అయ్యారు. అయితే పార్టీలో నెంబర్ 2 కావడంతో కూటమి ప్రభుత్వానికి టార్గెట్ అయ్యారు పెద్దిరెడ్డి. రామచంద్రారెడ్డి తో పాటు ఆయన కుమారుడు మిథున్ రెడ్డి పై కేసులు నమోదయ్యాయి. మద్యం కుంభకోణం కేసులో చాలా రోజులపాటు రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత జగన్ అనుసరిస్తున్న వైఖరితో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విభేదిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీని నడిపే విధానాన్ని తప్పుపడుతున్నట్లు సమాచారం.

**ఆ పరిణామాలతో కలత..**

పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జైలు నుంచి బయటకు వచ్చాక జగన్మోహన్ రెడ్డిని వచ్చి నేరుగా కలవలేదు. మిథున్ రెడ్డి జైల్లో ఉన్నప్పుడు ఆయనను పరామర్శించే ప్రయత్నం చేయలేదు జగన్. మిగతా పార్టీ నేతలు పరామర్శించి తన కుమారుడి విషయంలో జగన్ నిర్లక్ష్యం చేయడానికి పెద్దిరెడ్డి తట్టుకోలేకపోతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పార్టీ సైతం పుంజుకునే పరిస్థితి లేకపోవడంతో పెద్దిరెడ్డి పునరాలోచనలో పడినట్లు సమాచారం. ఆపై కూటమి ప్రభుత్వం కేసులతో పట్టు బిగిస్తుండడంతో పెద్దిరెడ్డి వైసీపీలో ఉండడం శ్రేయస్కరం కాదని భావిస్తున్నట్లు సమాచారం. అందుకే వ్యూహాత్మకంగా సైలెన్స్ పాటిస్తున్నారు. త్వరలో పార్టీకి గుడ్ బై చెబుతారని కూడా ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# సరూర్ నగర్ సంగ్రామం!

(మొదటి పేజీ తరువాయి)


ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తుందని గులాబీ పార్టీ ఆరోపిస్తోంది. అందుకే ఈ సభ నిర్వహణకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ సాధించేందుకు తక్షణమే హైకోర్టును ఆశ్రయించేందుకు గులాబీ పార్టీ లీగల్ టీం సిద్ధమైంది. దీంతో శనివారం నాటి సభ చుట్టు హైదరాబాద్ పొలిటికల్ సర్కిల్స్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

**బలమైన సెంటిమెంట్..**

తెలంగాణ రాజకీయాల్లో సరూర్నగర్ స్టేడియం వేదిక అనేది ఒక బలమైన సెంటిమెంట్. 2023 అసెంబ్లీ ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. ప్రచార పర్వం కూడా అదే లెవెల్ లో ఉండేది. అప్పట్లో ఇదే గ్రౌండ్లో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా సమక్షంలో.. ప్రతిపక్ష కాంగ్రెస్ యువ డిక్లరేషన్ ప్రకటించింది. నిరుద్యోగ భృతి,, మెగా డీఎస్సీ, ఉద్యోగాల భర్తీ వంటి ఆకర్షణీయమైన వాగ్దానాలతో నాడు కాంగ్రెస్ యువతను విపరీతంగా ఆకట్టుకుంది. అధికార పీఠాన్ని దక్కించుకుంది. ఇప్పుడు సరిగ్గా అదే వేదికను ఎంచుకొని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తిప్పి కొట్టాలని కేటీఆర్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.


**ఉద్యమ సమయంలో సైతం..**

తెలంగాణ ఉద్యమ దశలో సైతం పోరాటాల పురిటిగడ్డగా సరూర్ నగర్ కు మంచి పేరు ఉంది. అప్పట్లో విద్యార్థులతో పాటు యువజన పోరాటాలకు వేదికగా నిలిచింది. అటువంటి కేంద్రాన్ని ఇప్పుడు పోరాటానికి ఎంచుకున్నారు కేటీఆర్. రేవంత్ ప్రభుత్వం గద్దెనెక్కిన కాలంలో నిరుద్యోగులకు, యువతకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ.. వాటిని అమలు చేయకపోవడానికి ప్రస్తావిస్తూ కేటీఆర్ విమర్శల పర్వానికి దిగనున్నారు. దీనికి సరైన వేదిక సరూర్నగర్ గ్రౌండ్ అవుతుందని ఒక నిర్ణయానికి వచ్చారు. నాడు ప్రియాంక గాంధీ సభకు లేని అభ్యంతరాలు, నిబంధనలను ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తెరపైకి తేవడం కూడా చర్చకు దారితీస్తోంది. సభకు అనుమతి ఇవ్వకపోవడం పై గులాబీ పార్టీ శ్రేణులు మండిపడుతున్నాయి. సభ పై కాంగ్రెస్ పార్టీ భయపడుతోందన్న టాక్ వినిపిస్తోంది.




**గులాబీ పార్టీ ఆగ్రహం..**

అయితే ఈ సభకు అనుమతి నిరాకరించడం పై గులాబీ పార్టీ ఆగ్రహంతో ఉంది. ఎక్కడ సభ సక్సెస్ అవుతుందో నన్న భయం కాంగ్రెస్ పార్టీలో ఉందని గులాబీ పార్టీ నేతలు చేస్తున్నారు. ఈ యువ సంగ్రామ సభ ద్వారా అటు నిరుద్యోగ జెండాను ఎత్తుకుంటూనే.. అటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తమ క్యాడర్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని కేటీఆర్ గట్టి పట్టుదలతో ఉన్నారు. కోర్టు అనుమతితోనైనా సభను నిర్వహించి.. రేవంత్ సర్కార్ వైఫల్యాలపై చార్జ్ షీట్ విడుదల చేయడమే లక్ష్యంగా గులాబీ దళం వ్యూహాలు రక్షిస్తోంది. సరూర్నగర్ వేదికగా శనివారం జరగబోయే ఈ పొలిటికల్ హైడ్రామా.. మరింత ఫతాక స్థాయికి చేరే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.



## బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో కళ్యాణోత్సావాలు

### ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానం అందించిన అధికారులు

హైదరాబాద్: అమ్మవారి కళ్యాణానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు బల్కంపేట ఎల్లమ్మ ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి ఈ నెల 21 వ తేదీన జరిగే అమ్మవారి కళ్యాణం, 22 వ తేదీన నిర్వహించే రథోత్సవానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఆలయ పండితులు ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఇంచార్జి సూపరింటెండెంట్ నాగరాజు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి కళ్యాణాన్ని వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు వస్తారని, దీనికి అనుగుణంగా ఏర్పాట్లను చేయాలని చెప్పారు.

## ఏపీలో 12, దేశవ్యాప్తంగా 339 కోవిడ్ కేసులు నమోదు

**విజయవాడ:** ఏపీలో జూన్ 26 నుంచి జులై 16 వరకు 12 కొవిడ్ కేసులు నమోదు అయ్యాయి. కడపలో అత్యధికంగా 8 కొవిడ్ కేసులు నమోదు అయ్యాయి. గుంటూరులో 2.. విశాఖ, కాకినాడలో చెరో 1 కేసు రిపోర్టు అయ్యాయి. కొవిడ్ పాజిటివ్తో నలుగురు మృతి చెందారు. వారికి ముందే తీవ్ర అనారోగ్య సమస్యలు వున్నట్లు వైద్యులు గుర్తించారు. ఐదునమూనాలు జన్యుక్రమ విశ్లేషణ కోసం పూణే ఎన్ఐవీకి పంపించారు. రాష్ట్రంలో కేసులు చెదురుమదురుగా మాత్రమే.. క్లస్టర్లు లేవని సమాచారం. ప్రస్తుతం 3 మంది హోం ఐసోలేషన్లో.. 2 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరో 3 మంది కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. దేశవ్యాప్తంగా జూలై 1 నుంచి 339 కొవిడ్ కేసులు నమోదు అయ్యాయి. దేశంలో అత్యధికంగా కేరళలో 115 కొవిడ్ కేసులు నమోదు అయ్యాయి. కర్ణాటకలో 64.. మహారాష్ట్రలో 43.. తమిళనాడులో 39 కేసులు నమోదు అయ్యాయి.

## నీటి సంపులో దూకి తల్లీ బిడ్డల ఆత్మహత్య

నాగర్కర్నూల్: నాగర్కర్నూల్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్యకు పాల్పడింది. వెల్దండ మండలం పోతేపల్లిలో ఈ ఘటన జరిగింది. ఎనుముల శిరీష (23) తమ ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపులో కుమార్తె మానశ్రీ (3), కుమారుడు వర్షిత్ (4 నెలలు)ను పడేసి.. ఆపై తానూ అందులోకి దూకేసింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పిల్లలతో కలిసి శిరీష బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణంగా తెలుస్తోంది.

## బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఆలస్యంపై జపాన్ మాజీమంత్రి వ్యాఖ్యలు

### అందులో ఎంతమాత్రం నిజం లేదన్న విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ: ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో జాప్యంపై జపాన్ మాజీ మంత్రి హిడెకీ మకిహారా తాజాగా చేసిన ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఆ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగత అభిప్రాయమని భారత విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఆ కామెంట్స్ వాస్తవాలను ప్రతిబింబించట్లేదని అన్నారు. బుల్లెట్ రైలు ప్రాజెక్టు విషయంలో ఇరు దేశాల మధ్య చర్చలు సానుకూలంగా సాగుతున్నాయని అన్నారు. నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయని చెప్పారు. వచ్చే ఏడాది ఈ ప్రాజెక్టులో తొలి దశ అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఇక 2030 కల్లా జపాన్కు చెందిన ఈ10 సిరీస్ బు÷-లలెట్ రైళ్లు సరఫరా అవుతాయని ప్రభుత్వ వర్గాలు గతంలో పేర్కొన్నాయి.షిన్కాన్సెన్ సాంకేతికతతో ప్లాన్ చేసిన ఈ రైలు ప్రాజెక్టు ముందు అనుకున్న దానికంటే భిన్నంగా ఉందని జపాన్కు చెందిన ఒక ఇంజినీర్ ఇటీవల స్థానిక పత్రికలో ఒక వ్యాసం రాశారు. దీనిపై జపాన్ మాజీ మంత్రి హిడెకీ స్పందిస్తూ ఓ భారతీయ మంత్రి, అధికారులు గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని అన్నారు. స్వీయ ప్రయెజనాలకే పెద్ద పీట వేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సిగ్నలింగ్ వ్యవస్థ జపాన్కు దక్కలేదని అన్నారు.

## ప్రయాణికుల్లో రెండో తరగతి సరికాదు

### సెకంట్ క్లాస్ కేవలం కోచ్ గుర్తింపునకే

### రైల్వేప్రయాణికుల భద్రతపైనా సుప్రీం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,జూలై17: రైల్వే ప్రయాణికుల ఆత్మగౌరవం, భద్రత, ప్రమాద పరిహారానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలకమైన వ్యాఖ్యలు చేసింది. ఇకపై ప్రయాణికులను 'రెండవ తరగతి ప్రయాణికులు' అని సంబోధించవద్దని రైల్వే శాఖను ఆక్షేపించింది. 'క్లాస్' అనే విభజన కేవలం రైలు కోచ్లకు మాత్రమే పరిమితం కావాలని, మనుషులకు కాదని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రయాణికులను అలా పిలవడం రాజ్యాంగం కల్పించిన సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమని, ఇది గత చరిత్రలోని వర్గ విభజనలను గుర్తు చేస్తోందని ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించింది.ఒక రైలు ప్రమాద బాధితురాలికి రూ. 8 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించిన కోర్టు.. ప్రమాద సమయంలో టికెట్ పోయినంత మాత్రాన పరిహారాన్ని నిరాకరించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. బాధిత కుటుంబాలు అఫిడవిట్ ఇస్తే సరిపోతుందని, సదరు ప్రయాణికుడికి టికెట్ లేదని నిరూపించాల్సిన బాధ్యత పూర్తిగా రైల్వే శాఖదేనని స్పష్టం చేసింది. రైల్వే ప్రమాద పరిహార చట్టాలను మానవతా దృక్పథంతో, ఉదారంగా అమలు చేయాలని ధర్మాసనం హితవు పలికింది. భద్రతా నిబంధనలు కాగితాల్లో బాగున్నా.. క్షేత్రస్థాయిలో అమలు లోపించిందని అసంతృప్తి వ్యక్తం చేసింది. రైల్వేల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయడం ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, రైల్వే భద్రతను కూడా మెరుగుపరచవచ్చని కోర్టు సూచించింది. అదే సమయంలో ప్రయాణికులు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని, ప్రాణాలకు తెగించి ఫుట్బోర్డ్ ప్రయాణాలు చేయవద్దని ధర్మాసనం హెచ్చరించింది.

## కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్కు ఫిల్మ్ ఫెడరేషన్ షాక్

### వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని షోకాజ్ నోటీసులు

హైదరాబాద్: కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్కు ఫిల్మ్ ఫెడరేషన్ షాక్ ఇచ్చింది. ఫిల్మ్ ఫెడరేషన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ అతడికి శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. జులై 12న జానీ మాస్టర్ చేసిన వ్యాఖ్యలను ఫిల్మ్ ఫెడరేషన్ సీరియస్గా తీసుకుంది. జులై 14న విచారణకు హాజరు కావాలంటూ అతడికి సూచించింది. దీనిపై జానీ మాస్టర్ నుంచి స్పందన లేదు. దీంతో ఫిలిం ఫెడరేషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. వారం రోజుల్లో లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని జానీ మాస్టర్ను ఆదేశించింది. బహిరంగ క్షమాపణలు చెప్పకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించింది.అలాగే డ్యాన్సర్ల అసోసియేషన్ తీరుపై ఫిల్మ్ ఫెడరేషన్ మండిపడింది. డ్యాన్సర్ల అసోసియేషన్ అధ్యక్షురాలు సుమలత తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జనరల్ బాడీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని ఆమెకు స్పష్టం చేసింది. డ్యాన్సర్ల ఉపాధికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. అయితే వివరణ ఇచ్చే వరకు డాన్సర్ అసోషియేషన్తోపాటు జానీ మాస్టర్కు సహకరించకూడదంటూ అనుబంధ సంఘాలకు ఫిలిం ఫెడరేషన్ ఆదేశాలు జారీ చేసింది.

## జగన్ కోసం కపిల్ సాహు!



ఈ క్రమంలో కొత్త వ్యూహ కర్తను రంగంలోకి దించినట్లు తెలుస్తోంది.

**పీకే తరువాత రుషిరాజ్ సింగ్..:**


జగన్మోహన్ రెడ్డికి చిరస్మరణీయమైన విజయాన్ని అందించారు వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్. 2014లో 67 సీట్లతో బలమైన ప్రతిపక్షంగా నిలిచింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే 2019లో అధికారంలోకి రావాలనుకున్న జగన్మోహన్ రెడ్డి ప్రశాంత్ కిషోర్ ను వ్యూహకర్తగా నియమించుకున్నారు. ఆ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ వ్యూహాలు ఎంతగానో పనిచేసాయి. పీకే నేతృత్వంలోని ఐప్యాక్ టీం చాలా బాగా పనిచేసింది. 2019 ఎన్నికల్లో జగన్ అధికారంలోకి వచ్చేందుకు ప్రశాంత్ కిషోర్ వ్యూహాలు బాగానే దోహదపడ్డాయి. అయితే తరువాత స్వరాష్ట్రంలో రాజకీయాల కోసం వ్యూహకర్త పదవిని వదులుకున్నారు ప్రశాంత్ కిషోర్. ఆయన తర్వాత రుషిరాజ్ సింగ్ నేతృత్వంలో ఐపాక్ టీం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సేవలందించింది. కానీ మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి తప్పలేదు.

**విజయ్ కు మంచి గెలుపు..**

అయితే మరోసారి రుషిరాజ్ సింగ్ ను కొనసాగించేందుకు జగన్మోహన్ రెడ్డి సుముఖత చూపలేదు. కానీ తాజాగా ఇప్పుడు తమిళనాడులో విజయ్ గెలుపు కోసం కృషి చేసిన వ్యూహకర్త కపిల్ సాహు సేవలను వినియోగించుకోవాలని జగన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ బృందంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. తమిళనాడులో విజయ్ గెలుపులో కీలకంగా వ్యవహరించారు కపిల్ సాహు. తమిళనాడులో విజయ్ తో జగన్మోహన్ రెడ్డి సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్న తరుణంలో.. కపిల్ సాహు సేవలను వినియోగించుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అంతా అనుకున్నట్టు జరిగితే కపిల్ సాహూ వైసిపికి రాజకీయ వ్యూహకర్తగా రంగంలోకి దిగడం ఖాయమని తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## కోవిడ్ వ్యాప్తిపై నిరంతన పర్యవేక్షణ

### ఆందోళన చెందాల్సిన పనిలేదన్న మంత్రి సత్యకుమార్



విజయవాడ: కొవిడ్పై నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కేసుల పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎన్టీఆర్ జిల్లా రాయనపాడులో మీడియాతో ఆయన మాట్లాడారు. దేశంలోని ఇతర రాష్టాల్లోన్రూ కొవిడ్ కేసులు వస్తున్నాయన్నారు. కేరళలో 115, కర్ణాటకలో 64, తమిళనాడులో 39 కేసులు బయటపడ్డాయని.. రాష్ట్రంలో 13 మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. నమూనాలను సేకరించి పుణెలోని ల్యాబ్కు పంపించామని చెప్పారు. శానిటైజర్లు, కొవిడ్ సామగ్రి అందుబాటులో ఉంచామని.. ఆస్పత్రుల్లో ఐసోలేషన్ వార్డులు పెట్టామన్నారు. ప్రస్తుతం నమోదవుతున్నవి ప్రమాదకరమైన వేరియంట్ కాదని చెప్పారు.





## హాట్‌హాట్‌గా సాగనున్న

# పార్లమెంట్ !

**పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సమయం ఆసన్నమైంది. ఈ సమావేవాలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకోబోతున్నాయి. ఈ క్రమంలో ఎవవరి వ్యూహాల్లో వారు ఉన్నారు. విపక్ష పార్టీలు కూడా తగిన వ్యూహాలతో సిద్ధం అవుతున్నారు. అధికార పార్టీ వేసే ఎత్తుగడలకు ధీటుగా నిలవాలని ఇండియా కూటమి సన్నద్ధం అవుతోంది.**

సోమవారం నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత జరుగుతున్న సమావేశాలు కాబట్టి ఈసారి హాట్‌హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు కాంగ్రెస్ వ్యూహం సిద్ధం చేసింది. అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, విద్యా వ్యవస్థలో అవ్యవస్థలు, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు వంటి కీలక అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్ణయించింది. అలాగే నియోజక వర్గాల పునర్విభజన, మంత్రులు-ముఖ్యమంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. డీలిమిటేషన్‌పై అఖిలపక్ష భేటీ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అధికార ఎన్‌డిఎ పెద్దగా పట్టించుకోవడం లేదు. గత పార్లమెంట్ సమావేశాలకు ముందు కూడా ఇలాంటి డిమాండ్ వచ్చింది. అయినా కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. పార్లమెంటులో చర్చించే ముందు అఖిలపక్షంతో చర్చించడం ఆనవాయితీ ఉండేది. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దానిని తుంగలో తొక్కారు. అఖిలపక్షాలు ఏర్పాటు చేయడం, చర్చించడం మోడీకి పెద్దగా ఇష్టం ఉండదని గత 12 ఏళ్లుగా చూస్తున్నాం. ఇకపోతే జూలై 20 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమై వ్యూహాన్ని ఖరారు చేసుకుంది. రామ మందిర విరాళాల దుర్వినియోగం, ప్రశ్నాపత్రాల లీకులు, విద్యా వ్యవస్థలో క్షీణత, రాజ్యాంగ సంస్థల బలహీనత, రాజకీయ పార్టీల విభజన, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు, ఎథనాల్ మిశ్రమ ఇంధన విధానం, అటవీ నరికివేత, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల హక్కులపై దాడులు వంటి అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జునఖర్గే తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా డీలిమిటేషన్ బిల్లును మళ్లీ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్.. ఆరోపించారు. ఏప్రిల్ 17న ప్రభుత్వం రెండు మూడవ వంతు మెజారిటీ సాధించడంలో విఫలమైందని, ఇప్పుడు మరోసారి అదే బిల్లును తీసుకురావాలని చూస్తోందన్నారు. డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్ గతంలో ఎలా వ్యతిరేకించిందో ఇప్పటికీ అదే వైఖరి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే 30 రోజుల పాటు జైలులో ఉన్న మంత్రులు, ముఖ్యమంత్రులను పదవి నుంచి తొలగించే రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తామని వెల్లడించారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్ అంశంపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ జేపీసీపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు జైరాం రమేష్ తెలిపారు. అలాగే వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు, ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు, జాతీయ ఆహార భద్రత చట్టం-2013 సవరణలు వంటి బిల్లులను కూడా కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం తీసుకురానున్న శాసనసభ్య కార్యక్రమాల్లో కాంగ్రెస్ మద్దతు ఇవ్వగల బిల్లు ఏదీ కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్‌ను ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య ఆధారంగానే అమలు చేస్తే కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని జైరాం రమేష్ స్పష్టం చేశారు. అమిత్ షా రాజకీయ పార్టీలను చీల్చి రెండు మూడవ వంతు మెజారిటీ సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన ఆయన.. అది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అవమానమని విమర్శించారు. అయితే బీజేపీకి లోక్‌సభలో రెండు మూడవ వంతు మెజారిటీ సాధ్యం కాదని

ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు ఇండియా కూటమి సోమవారం వ్యూహ సమావేశం నిర్వహించనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆదివారం అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశమై వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై చర్చించనుంది. జూలై 20 నుంచి ప్రారంభ మయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13 వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులతో పాటు పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మరోవైపు నీట్ ప్రశ్నాపత్రాల లీక్, రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెరుగుతున్న చమురు ధరలు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. కేంద్రం కూడా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా వ్యవహరిస్తోంది. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నా, వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదు. వాటిపై చర్చించి నిర్ణయం తీసుకునే చొరవ కూడా తీసుకోవడం లేదు. మొత్తంగా ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు ప్రవేశ పెడితే ఎలా నెగ్గుకు వస్తారన్నదే ఆసక్తిగా మారింది. మహిళా బిల్లును కలిపే పెడతారా అన్నది తెలియదు. అఖిలపక్షంలో చర్చించేందుకు ఎందుకనో మోడీ ఇష్టపడడం లేదని తెలుస్తోంది. అదేదో పార్లమెంటులోనే చర్చించాలన్నది ఆయన వ్యూహంగా ఉన్నట్లు అర్థం అవుతోంది.

**మనిషి జననం నుంచి మరణం వరకు సాగే ప్రయాణం కేవలం శ్వాస తీసుకోవడం, వదలడమే కాదు. అది ఒక అంతులేని అన్వేషణ. ఈ అన్వేషణ కేవలం భౌతిక సంపదలు, కీర్తి ప్రతిష్టల కోసమేనని భావిస్తే పొరపాటే. వాస్తవానికి, ప్రతి గుండె లోతుల్లోనూ తన ఉనికిని తెలుసుకోవాలనే, జీవిత పరమార్థాన్ని గ్రహించాలనే ఒక తపన నిరంతరం జ్వలిస్తూనే ఉంటుంది. నిత్య జీవితంలో చీకటి ఎక్కడ ప్రారంభమవుతుందో, వెలుతురు ఎక్కడ అంతమవుతుందో స్పష్టంగా గుర్తించలేని ఒక అస్పష్టమైన సంధి రేఖపై మానవుడు నిత్యం నడుస్తుంటాడు. ఈ సంఘర్షణే, ఈ అంతర్మథనమే మనిషిలోని సృజనాత్మకతకు ఊపిరి పోస్తుంది.**



# కాల ప్రవాహంలో మానవ ఉనికి

ఇదే మనిషిని అద్భుతమైన కవిగా, సత్యాన్వేషణ చేసే తత్వవేత్తగా, భక్తి మార్గంలో సాగే ఒక నిస్వార్థ సాధకుడిగా తీర్చిదిద్దుతుంది. ఈ జీవన ప్రయాణంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుంటూ సాగడమే మానవత్వానికి పరిపూర్ణత చేకూరుస్తుంది. వార్తా పత్రికల పీఠికల్లాంటి లోతైన విశ్లేషణతో గమనిస్తే, ఈ అన్వేషణే మానవ ప్రగతికి అసలైన మూలస్తంభంగా నిలుస్తుంది.మానవ మేధస్సు సృష్టించిన తత్వశాస్త్రంలో వెలుగు, చీకటి అనేవి కేవలం భౌతిక పరమైన అంశాలు కావు. ఇవి మానసిక అనుభూతులకు ప్రతీకలు. వెలుతురు లేకపోతే చీకటి ఉనికికి అర్థమే ఉండదు, అలాగే చీకటి సాంద్రత తెలియకపోతే వెలుగుకు విలువ దక్కదు. నిత్య జీవన స్రవంతిలో సుఖ సంతోషాలు వెల్లివిరిసినప్పుడు మాత్రమే మనం ఆనంద వెలుగులను ఆస్వాదిస్తాం. కానీ వైఫల్యాలు ఎదురైనప్పుడు కలిగే కటిక చీకటిలోనే అసలైన సహనం, స్థైర్యం పరీక్షించబడతాయి. జీవితంలో నిరాశానిస్పృహలు మనల్ని ఆవరించినప్పుడు, ఆ కష్ట కాలమే మనలోని నూతన శక్తిని వెలికితీసేందుకు ఒక అద్భుతమైన అవకాశంగా భావించాలి. ఒకే గోడకు ఉన్న రెండు కిటికీల్లా ఈ రెండూ మన మనోఫలకంపై విభిన్న చిత్రాలను గీస్తాయి. సృష్టి క్రమంలో పగలు రాత్రిని ఎన్నడూ తృణీకరించదు, రాత్రి కూడా పగటి వెలుగులను ద్వేషించదు. కాలచక్రంలో ఈ రెండూ క్రమబద్ధంగా సాగుతూ సృష్టి సమతుల్యతను కాపాడుతున్నాయి. మానవ జీవితం కూడా ఇటువంటి హెచ్చుతగ్గుల సమతుల్యతతోనే పరిపూర్ణమవుతుంది.

సమాజంలో అత్యంత భయంకరమైనదిగా, విపత్కరమైనదిగా భావించేది మృత్యువును మాత్రమే. అయితే, ఈ భౌతిక జగత్తులో మృత్యువు అనే సత్యం లేకపోతే జీవితానికి ఎటువంటి ప్రాధాన్యత ఉండేది కాదు. ప్రతి క్షణం అంతమైపోతుందనే పదునైన వాస్తవమే మనిషిని ప్రతి నిమిషాన్ని ఆరాధించేలా, ప్రేమించేలా ప్రేరేపిస్తుంది. చెట్టు నుండి పండుటాకు రాలిపోవడం అనేది ప్రకృతి నాశనం కాదు, అది కొత్త చిగురుకు, సరికొత్త జీవానికి అవసరమైన స్థలాన్ని కల్పించడం మాత్రమే. శాశ్వతంగా ఇక్కడే ఉండిపోతామనే భ్రమలో బతికే కంటే, మన వంతు బాధ్యతను సక్రమంగా నెరవేర్చి నిష్క్రమించడమే ఉత్తమమైన జీవన విధానం. మృత్యువు అనేది జీవితానికి ముగింపు కార్డు కాదు, అది మరొక అద్భుతమైన అధ్యాయానికి ప్రవేశ ద్వారం మాత్రమేనని మన ప్రాచీన ఋషులు, ఆధునిక తత్వవేత్తలు ఘోషించారు. కాబట్టి, జీవితాన్ని సంపూర్ణంగా ఆస్వాదించాలంటే ముందుగా మృత్యువు పట్ల ఉన్న అపోహలను, భయాలను విడనాడాలి.సమాజం మనకు నిర్దేశించిన చట్టాలు, నైతిక నియమావళి ఒక ఎత్తయితే, మన అంతర్గత మనస్సాక్షి నిర్దేశించే సూత్రాలు మరొక ఎత్తు. పుణ్యం, పాపం అనేవి కేవలం గుడి గోపురాల వద్దో లేదా మత గ్రంథాల పుటలలోనో మాత్రమే నివసించే నిర్జీవ పదాలు కావు. అవి మన ఆలోచనల లోతుల్లో నిరంతరం సజీవంగా ఉండే సత్యాలు. సమాజం చూడనప్పటికీ, మరొకరికి నిస్వార్థంగా సాయం చేసినప్పుడు గుండెల్లో నిండే అలౌకిక తృప్తి పుణ్యం. అలాగే ఎవరికీ తెలియకుండా ఒకరికి కీడు తలపెట్టినప్పుడు అంతరాత్మను వేధించే అపరాధభావమే అసలైన పాపం. సమాజంలో మనం ప్రదర్శించే నైతిక ప్రవర్తనే మన వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది, అదే సమాజ సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుంది. శాస్త్రాలు కేవలం మార్గాన్ని చూపిస్తాయి, కానీ ఆ మార్గంలో నడవాలా వద్దా అనేది ప్రతి వ్యక్తి తన నైతిక స్పృహతోనే నిర్ణయించుకోవాలి. స్వర్గనరకాలు మరణానంతరం లభించే కల్పిత లోకాలు కావు, అవి మనం ఇక్కడే ఆలోచనల ద్వారా సృష్టించుకునే మానసిక స్థితులు.ప్రస్తుత సమాచార విప్లవ యుగంలో అసలైన సత్యాన్ని కనుగొనడం ఒక పెద్ద సవాలుగా మారింది. సామాజిక మాధ్యమాలు, వార్తా వేదికలలో సగం నిజాలు, వక్రీకరించిన అర్థసత్యాలు రాజ్యమేలుతున్నాయి. స్వార్థ ప్రయోజనాల కోసం సత్యాన్ని కప్పిపుచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కలుషితమైన నేటి సామాజిక వాతావరణంలో సత్యమే ఏకైక ఆయుధం కాగలదు. కానీ సత్యం అనేది ఎప్పటికీ చెరిగిపోని నిత్య నూతనమైన ప్రవాహం. అది కాల పరీక్షకు తట్టుకుని నిలబడుతుంది. అబద్ధం తాత్కాలికంగా ఆశ్రయం కల్పించవచ్చు, కానీ అది మనిషికి శాశ్వత మనశ్శాంతిని ప్రసాదించలేదు. అనుక్షణం మారే భౌతిక జగత్తులో కేవలం సత్యం మాత్రమే స్థిరంగా ఉంటుంది. అందుకే సమాజంలో నైతిక విలువల స్థాపనకు సత్యాన్నే పరమావధిగా స్వీకరించాలి.కాలం ఎవరి కోసమూ ఆగని ఒక నిరంతర ప్రవాహం. నిన్నటి రోజున మనం కన్న అద్భుతమైన కలలు నేటి వాస్తవాలు కాకపోవచ్చు. కానీ ఆ వైఫల్యం శాశ్వతం కాదు. ఈ రోజు అనుభవిస్తున్న కష్టాలు రేపటి విజయానికి బలమైన పునాదిగా మారుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే కాలం మనకు నేర్పే గొప్ప పాఠం. కాల చక్రంలో ప్రతి మలుపూ ఒక నూతన ఉత్తేజాన్ని ఇస్తుంది. భవిష్యత్తు గురించి అతిగా చింతించకుండా, వర్తమానంలో జీవించడమే ప్రశాంతమైన జీవితానికి అసలైన రహస్యం. నేటి దుఃఖం రేపటి అనుభవంగా మారి మనల్ని మరింత దృఢంగా మారుస్తుంది. ఈ మార్పును అంగీకరించినప్పుడే మనిషి జీవితంలో ప్రశాంతత లభిస్తుంది.మానవ సమాజాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద జబ్బు నాది-నీది అనే అహంకార పూరిత విభజన. ఇవే సమాజంలో అశాంతికి దారితీస్తున్నాయి. అయితే, ఆధ్యాత్మిక మరియు మానవీయ కోణంలో చూస్తే అందరి మూలం ఒక్కటే. పరస్పర గౌరవం, మానవతా దృక్పథమే సమాజంలో ఉన్న విభేదాలను తొలగించడానికి సహాయపడతాయి. వేర్వేరు పర్వతాల్లో పుట్టిన నదులు వేర్వేరు మార్గాల్లో ప్రవహించినప్పటికీ, చివరకు అనంతమైన సముద్రంలో కలిసి ఏకమవుతాయి. అలాగే మానవులు వేర్వేరు జాతులు, మతాలు, సంస్కృతులలో జీవిస్తున్నప్పటికీ, అందరి హృదయాల్లో వెలిగే చైతన్య జ్యోతి ఒక్కటే. ఈ సార్వత్రిక సత్యాన్ని గ్రహించినప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుంది.ఈ క్లిష్టమైన జీవన ప్రశ్నలకు సమాధానాల కోసం మానవాళి నిరంతరం శతాబ్దాలుగా అన్వేషిస్తూనే ఉంది. ఈ అన్వేషణ ప్రక్రియే మానవ మనుగడను సజీవంగా ఉంచుతుంది. నిరంతరం ఎదురయ్యే ద్వంద్వాల మధ్య నలిగిపోకుండా, సమతుల్యతను పాటిస్తూ ముందుకు సాగడమే అసలైన పరిణతి. తరతరాలుగా వస్తున్న మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం మనకు నేర్పిన జ్ఞానం కూడా ఇదే. నిరంతరం సాగే ఈ జీవన యాత్రలో సమిష్టి శాంతిని సాధించడమే మన అందరి అంతిమ గమ్యం కావాలి.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# బిల్లుల పాస్ కోసం బిజెపి వ్యూహం



గత పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోవడంతో బిజెపి మరింత పట్టుదలగా అడుగులు వేస్తోంది. బిల్లులు ఆమోదింపచేసుకోవడానికి ఇదే సమయమని కమలనాథులు భావిస్తున్నారు. అయితే చర్చల ద్వారా ఏకాభిప్రాయం సాధించేందుకు మాత్రం ఆ పార్టీ ముందుకు రావడం లేదు. గత సెషన్‌లో బిజెపి వ్యూహాత్మకంగా ఉందని అంతా భావించారు. కానీ ఓటింగ్ సమయంలో దానికి వ్యూహం లేదని తేలిపోయింది. ప్రతిపక్ష పార్టీలే ఓ రకంగా వ్యూహాత్మకంగా నిలిచి తమ పట్టును నిలబెట్టుకున్నాయి. దీంతో రాజ్యాంగ సవరణ బిల్లులు బలం లేకపోవడంతో వీగిపోయాయి. ఇప్పుడు మరోమారు ప్రయత్నంలో బిజెపి వ్యూహం ఫలిస్తుందా లేదా అన్న చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో లోక్‌సభ సీట్లను 2011 జనాభా లెక్కల ఆధారంగానే పెంచడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నెగ్గించుకోవాలన్న పట్టుదలతో భాజపా నాయకత్వం పనిచేస్తోంది. 2/3వ వంతు ఆధిక్యం లేకపోవడంతో బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లు వీగిపోవడం అధికారపక్షానికి ఇబ్బందికరంగా పరిణమించింది. తర్వాత ప్రతిపక్షం దూకుడు మొదలుపెట్టింది. ఇటీవల అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. తృణమూల్‌కు చెందిన 28 మంది లోక్‌సభ సభ్యుల్లో 20 మంది వేరుకుంపటి పెట్టుకొని అధికారపక్షానికి మద్దతు పలికారు. ఇండియా కూటమితో డీఎంకే తెగదెంపులు చేసుకుంది. ఈ రెండు అవకాశాలను అనుకూలంగా మలచుకునే పనిలో భాజపా నాయకత్వం తలమునకలైంది. ఇదివరకు డీలిమిటేషన్ బిల్లులో సీట్లపెంపు ప్రతిపాదన ఉన్నా దానికి ప్రాతిపదికను పెట్టలేదు. ఈసారి అలాకాకుండా.. రాష్ట్రాల్లో ఇప్పుడున్న సీట్లను 50శాతం మేర పెంచుతామని, దానివల్ల లోక్‌సభలో ప్రాతినిధ్య నిష్పత్తి యథాతథంగా కొనసాగుతుందని భరోసా ఇవ్వడానికి బిజెపి సమాయత్తమైంది. ఈ మార్పునకు ఇప్పటికే ఇండియా కూటమిలోని శరద్‌పవార్ పార్టీ ఆకర్షితమైంది. 50శాతం సీట్లు పెంచేలా బిల్లులో స్పష్టత ఇస్తే మద్దతు ఇవ్వడానికి అభ్యంతరం లేదని ప్రకటించింది. డీఎంకే కూడా వ్యతిరేకించకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. భాజపా నాయకత్వం ఈ అంశంపై అన్ని పార్టీలతో తెరవెనుక మంత్రాంగం నెరపుతోంది. ప్రధానంగా డిఎంకె, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపిలను బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. తృణమూల్ చీలిపోవడం, మరోపార్టీ ఇండియా కూటమికి దూరంగా ఉండటంతో తమకు ఇంతకంటే మంచి తరుణం రాదని భావించి.. మిగిలిన పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలను కమలనాథులు ముమ్మరం చేశారు. ఇప్పటికే భాజపా అత్యున్నత నాయకత్వం ప్రధానమంత్రి నివాసంలో దీనిపై చర్చించి వ్యూహరచన చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం లోక్‌సభలో ఎన్డీయే కూటమికి 293 సీట్లున్నాయి. తృణమూల్ నుంచి విడిపోయిన 20 మంది, ఉద్ధవ్‌ఠాక్రే శివసేన నుంచి బయటపడిన ఆరుగురు ఎంపీలను కలిపితే ఆ సంఖ్య 319కి చేరనుంది. శరద్‌పవార్ పార్టీకి చెందిన 8 మంది మద్దతు లభిస్తే 327కి, డీఎంకే అండగా నిలిస్తే ఈ సంఖ్య 349కి చేరుతుంది. 2/3వ వంతు బలమైన 360ని చేరుకోవడానికి మరో 11మంది అవసరమవుతారు. వైకాపాకు చెందిన నలుగురు, ఒక స్వతంత్ర సభ్యుడు మద్దతు పలకడానికి సిద్ధంగా ఉన్నారు. అంటే ఇంకా ఆరుగురు తక్కువవుతారు. ఒకవేళ డీఎంకే గైర్హాజరైతే సభ సంఖ్యాబలం 518కి తగ్గుతుంది. అప్పుడు హాజరైనవారిలో 346 మంది మద్దతిస్తే చాలు. సభలోని 540 మంది హాజరైతేనే మెజార్టీకి 360 మంది అవసరం అవుతారు. మొత్తంగా బిజెపి వ్యూహం ఫలిస్తుందా లేకపోతే బెడిసి కొడుతుందా అన్నది చూడాలి.

# కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం

## మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న బైక్.. ఇద్దరు యువకులు మృతి





**కూకట్ పల్లి, జూలై 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన అఖిలేష్ యాదవ్ (24) కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తూ హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత తన స్నేహితుడు మహ్మద్ యునుస్ (26)తో కలిసి బైక్‌పై జేఎన్‌టీయూ నుంచి కూకట్‌పల్లి వైపు బయలుదేరారు. ఈ క్రమంలో కూకట్‌పల్లి భాగ్యనగర్ బస్‌స్టాప్ సమీపంలో మెట్రో పిల్లర్ నంబర్--746 వద్ద బైక్ ఒక్కసారిగా అదుపుతప్పి పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడగా, అఖిలేష్ యాదవ్ ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన మహ్మద్ యునుస్‌ను స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో సమీప ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను కూడా మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇద్దరు యువకుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## 17 ఎకరాల భూదాన్ ల్యాండ్ సమస్యను పరిష్కరించండి...


### బండి రమేష్ కు వినతిపత్రం అందించిన లబ్ధిదారులు

### బాధితులకు న్యాయం జరిగేదాకా వారి పక్షాన నిలబడతానని బండి రమేష్ హామీ



**కూకట్ పల్లి, జూలై 17 (క్రైమ్ మిర్రర్) :** దశాబ్దాలుగా పరిష్కారం దొరకని భూదాన్ ల్యాండ్ సమస్యకు సహాయం చేసి 800 మంది లబ్ధిదారులకు న్యాయం చేయాలని బాధితులు పీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని కలిసి అభ్యర్థించారు. మూసాపేట ఆంజనేయ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన బాధితులు, పలువురు స్థానిక రాజకీయ నాయకులు, ఐడిపియల్ ఉద్యోగుల అండతో సుమారు 17 ఎకరాల భూదాన్ భూమిని కబ్జా చేసి హక్కుదారులను బెదిరిస్తున్నారని, హైకోర్టు క్లియర్ డైరేషన్స్ ఉన్నప్పటికీ అధికారులు కూడా ఒత్తిళ్లకు లొంగి సమస్యపై దృష్టి పెట్టడం లేదని వాపోయారు. మీరు కల్పించుకొని న్యాయం చేయాలని రమేష్ కి విజ్ఞప్తి చేసి, వినతిపత్రం అందచేశారు. బాధితుల సమస్య పూర్వాపరాలు తెలుసుకున్న బండి రమేష్, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య తక్షణం పరిష్కరించేందుకు చొరవచూపాలని కోరారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు ఎలాంటి అక్రమాలకు, ఒత్తిడులకు లొంగినా పై అధికారులకు పిర్యాదు చేస్తానని, బాధితులకు న్యాయం జరిగేదాకా వారి పక్షాన నిలబడతానని బండి రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఖలీమ్ ఖాన్, ఫాల్గుణ రావు, చంద్రరావు, వాసు, నారాయణ, ఆంజనేయులు, రఘువీర్, మల్లికార్జున్, వాణి, కనకమ్మ వజ్రం, భూదాన్ ల్యాండ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అన్యాయం జరిగిన కార్మికుడికి "మే" నెల రావాల్సిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, జూలై 17 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియాలోని ఓ కంపెనీలో సంజయ్ కుమార్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ లో నుండి డ్యూటీ మానేయడం జరిగింది. సంజయ్ కుమార్ కు కంపెనీ యజమాన్యం మే, నెల వేతనం రావాల్సి ఉండగ అవి ఇవ్వకపోవడంతో యజమాన్యం అతన్ని పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అతనికి వేతనం ఇవ్వకుండా మాయమాటలు చెప్పి అతని ఇబ్బంది పెట్టేవారు. అడిగి అడిగి ఇబ్బంది చెందిన సంజయ్ కుమార్ అనే కార్మికుడు కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన జీడిమెట్ల ఇండస్ట్రీ లో ఉన్న కంపెనీ యజమాన్యం దగ్గరికి వెళ్లి కార్మికుడు సంజయ్ కుమార్ కి రావాల్సిన వేతనం ఇప్పించడం జరిగింది. కార్మికుడు సంజయ్ కుమార్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మికనాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, మోజెష్, కిరణ్, పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాలను ఆన్ లైన్ చేయడం లో వేగం పెంచాలి

### ఈఆర్ఓ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి




**గండిపేట(క్రైం మిర్రర్):** ఓటరు నమోదు జాబితా సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ), రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఏఈఆర్ ఓ మల్లారెడ్డి తో కలసి సూపర్వైజర్లతో ఆయన సమావేశమైనారు. ఈ సందర్భంగా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గం పరిధిలో 6,35,283 మంది ఓటర్లుండగా, మనం 6,35,281 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సకాలంలో వారి ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకుని ఆన్ లైన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు 2,39, 653 మంది ఓటర్లకు చెందిన ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి వారి నుంచి తీసుకుని ఆన్ లైన్ చేయడం జరిగిందన్నారు.

**అత్తాపూర్ సర్కిల్ లో...**

అత్తాపూర్ సర్కిల్ లోని 249 పోలింగ్ బూత్ లలో 2,93,744 మంది ఓటర్లుం డగా, ఇప్పటి వరకు 1,03,479 మంది ఓటర్లకు సంభందించిన ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలను ఆన్ లైన్ చేయడం జరిగిందన్నారు. మిగతా 1, 90, 265 ఓటర్లకు సంబందించిన ఎన్యుమరేషన్ ఫారాలను కూడా సకాలంలో పూర్తి చేసి తీసుకుని ఆన్లైన్ చేయించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ప్రతి రోజు కష్టపడి పనిచేయాలన్నారు.

# బహదూర్‌గూడ ప్రజలు భయపడొద్దు

## రైతులకు మెరుగైన ప్యాకేజీ: కాంగ్రెస్ నాయకులు



**గండిపేట(క్రైం మిర్రర్):** శంషాబాద్ డివిజన్ పరిధిలోని బహదూర్‌గూడ గ్రామ ప్రజలు, రైతులు ఎలాంటి భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని రీతిలో అత్యంత మెరుగైన ప్యాకేజీని అందించబోతోందని పేర్కొంది. ఎల్లప్పుడూ పేద ప్రజల, రైతుల పక్షాన నిలిచేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్థానిక నాయకులు గుర్తుచేశారు. ఈ విషయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసమే అనవసరంగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, రెచ్చగొట్టే ధోరణిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కాలనీవాసులకు, రైతులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ బహదూర్‌గూడ రైతుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించారని నాయకులు తెలిపారు. రైతులకు మరింత న్యాయం జరిగేలా ఆయన ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో నేరుగా మాట్లాడారని వెల్లడించారు. రైతులకు నష్టపరిహారంతో పాటు అదనంగా ఎకరాకు 800 గజాల నుండి 1,000 గజాల వరకు నివాస స్థలాలు (ప్లాట్లు) దక్కేలా ముఖ్యమంత్రితో గట్టిగా చర్చిస్తున్నారని, ఇందుకు సంబంధించిన ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుండి త్వరలోనే రైతులకు అనుకూలమైన పూర్తి వివరాలు రానున్నాయని, కాబట్టి బహదూర్‌గూడ రైతాంగం ధీమాగా ఉండాలని ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ శ్రేణులు భరోసా ఇచ్చారు.

## మూసాపేట డిప్యూటీ కమిషనర్‌కు ఘన సన్మానం..

### సేవలకు ప్రశంసల జల్లు!

### తెలంగాణ రాష్ట్ర ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం



**కూకట్ పల్లి, జూలై 17 (క్రైమ్ మిర్రర్) :** మూసాపేట సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ప్రజలకు పారదర్శ కంగా, బాధ్యతాయుతం గా సేవలందిస్తూ మున్సిపల్ పరిపాలనలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వై. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపల్ సేవలను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సహకారంతో నగరాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా మరింత సమర్థవంతంగా సేవలందిస్తామని తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగగా, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు ఓసి సంఘం నాయకులు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా జి. ప్రశాంత్ బాధ్యతలు



**బాలానగర్, జూలై 17 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా జి. ప్రశాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన టి. నర్సింహా రాజు గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా బదిలీ కావడంతో, ఆయన స్థానంలో జి. ప్రశాంత్‌ను నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ జి. ప్రశాంత్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రాజీలేని విధంగా పనిచేస్తామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందిస్తామని చెప్పారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతన సీఐను ఎస్ఐలు హాజీ మియా, వినోద్ కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు శేఖర్, ఆనంద్ కుమార్ తోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

## ఖమ్మంలో దూదేకుల సంఘం నేత గాలిబ్ సాహెబ్

### 5 వ వర్ధంతి వేడుకలు


### అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించిన దూదేకుల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ బాషా



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర దూదేకుల/నూర్బాష్ సంక్షేమ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కీర్తీ శేషులు జానాబ్ షేక్ గాలిబ్ సాహెబ్ 5 వ వర్ధంతి వేడుకలు ఖమ్మం ఇల్లందు రోడ్ లో గల బల్లెపల్లి మదర్ థెరిస్సా ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దూదేకుల జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ బాష మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ జానీ భాయ్ రాష్ట్ర జేఏసీ సీనియర్ నాయకులు షేక్ సిద్దా సాహెబ్ పాల్గొన్నారుఎ వక్తలు గాలిబ్ ఆశయాలు సాధిస్తామని తెలిపారు. తెలంగాణ జాక్ ఏర్పాటుకు సంబంధించి విది విధానాలు మాట్లాడారు. ప్రభుత్వం నుంచి మన కుల దామాషా ప్రకారం రావాల్సిన వాటా సాధించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ లాల్ జాన్ పాషా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ రహీమ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షేక్ జానీ బేగం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ సఖినాబి ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రహీమ్ పాషా షేక్ సిద్దు పాషా షేక్ సైదా హుస్సేన్ సీనియర్ నాయకులు షేక్ సైదులు షేక్ నాజ్ బేగం షేక్ మౌలానా సీనియర్ నాయకులు షేక్ సాహెబ్ హుస్సేన్ జిల్లా నాయకులు పోలిశెట్టి గూడెం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు అమర వీరులకు సత్వరమే న్యాయం చేయాలి

## కేకే కమిటీకి వినతి పత్రం అందించిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం:** తెలంగాణ ఉద్యమకారులకు అమర వీరులకు సత్వరమే న్యాయం చేయాలని కేకే కమిటీకి వినతి పత్రం అందించిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న సాధారణ ప్రజలతో పాటు ఉద్యోగ పలు ఉద్యోగ కర్షక విద్యార్థి ఉద్యమ సంఘాల నాయకులు అందరి ఆకాంక్ష ఒక్కటే అందరు కూడా ఏకాభిప్రాయంతో చేస్తున్న డిమాండ్ కూడా ఒక్కటే. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ అమరవీరులకు కేకే కమిటీ సత్వర న్యాయం చేయాలి.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేసే విషయంలో నిర్లక్ష్యం వహించారు. ఏ కొందరికో న్యాయం చేసి చేతులు దులుపు కున్నారు. నిజంగా నిజమైన న్యాయ కల్పన భద్రత కల్పంచడంలో కేసీఆర్ కాలక్షేప్ చేశారు. అందుకు తగ్గ ఫలితాన్ని అనుభవించారు. తెలంగాణ ఉద్యమకారులను అమర వీరులను గుర్తించడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎలాంటి కాలయాపన చేయకుండా ఈ విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు వెళ్లాలని ఉద్యమకారులను అమరవీరుల కుటుంబాలను గుర్తించడంలో స్పష్టమైన విధి విధానాలను రూపొందించి ఇప్పటికైనా న్యాయం చేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేకే కమిటీ ఉద్యమకారులను అమరవీరులను గుర్తించేందుకు ఒక నిర్దష్టమైన కార్యచరణను చేపట్టాలి. ఇలా చేయకుండా కేకే కమిటీ అందరిని పిలువడం అనేది కేవలం కాలక్షేపం చేసేందుకే అని పలువురు అనుమాన పడుతున్నా సమయంలో వీటన్నిటిని బ్రేక్ చేసి ఆ నాడు పని చేసిన ఉద్యమకారుల నాయకులను ఆయా సంఘాలను పిలిపించి మాట్లాడితే మంచి పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఉద్యమ సంఘాలు ఉద్యమ నాయకులు చేపట్టిన వివిధ కార్యక్రమాలకు ఈ సంఘాలు మద్దతు పలికాయి.అదే విధంగా సకల జనులు ఇందులో పాల్గొన్నారు. వారి పాత్ర అంతవరికే పరిమితం. గతంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంపై శ్రీక్రిష్ణ కమిటీని నియమిస్తే ఆ కమిటీ నిధుల విషయంలో న్యాయం చేయలేదు. ఇప్పుడు కేకే కమిటీ కూడా శ్రీ క్రిష్ణ కమిటీ వలే వ్యవహరించకుండా అన్ని రకాలు గా ఆలో చించాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తెలంగాణ ఉద్యమకారులు అమరవీరుల కుటుంబాలు నిర్వహించిన పాత్ర అందరికి తెలిసిందే. ఆలస్యంగా సుమారు రెండున్నర సంవత్సరాల అనంతరం ఏర్పాటు చేసిన కేకే కమిటీ ఇంకా ఆలస్యం చేస్తే మరో సారి అన్యాయమే జరుగుతుంది. కాబట్టి సత్వరం మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్ని అమలు చేయాలన్నారు.

**తెలంగాణ ఉద్యమకారుల ప్రధాన డిమాండ్స్**

తెలంగాణ ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు 25 వేల రూపాయల పింఛన్లను 250 గజాల ఇంటి స్థలాన్ని హెల్త్ కార్డులను ఐడీ కార్డులను ఉచిత బస్సు పాసులను అందజేయాలి. ఫ్యూచర్ సిటీలో ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలి. ఉద్యమకారులకు ప్రత్యేకమైన హాస్పటల్ నిర్మాణం చేపట్టాలి. హామీలపై హామీలు గుప్పించి పది సంవత్సరాల కాలం పాటు తన పాలనలో ఆశలు కల్పించి నమ్మక ద్రోహానికి పాల్పడ్డ కేసీఆర్ వలె కేకే కమిటీ పనిచేయకుండ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్ని అమలు చేసే విషయంలో నిర్దిష్ట విధానాలు రూపొందించి ముఖ్యమైన డిమాండ్లను అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలి. అలా కాకుండా కేకే కమిటీ కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఔనత్యాన్ని పెంపొందించే విధంగా చేపడుతున్న కార్యచరణను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధైర్యంగా నిర్ణయం తీసుకోవాలి. లేని పక్షంలో గత కేసీఆర్ ప్రభుత్వాని పట్టిన గతి నేటి కాగ్రెస్ ప్రభుత్వానికి పడుతుంది. కేకే కమిటీ వ్యవహార పై కాంగ్రెస్ పార్టీ అదిష్టానం కూడా ద-ష్టి సారించి, కేకే కమిటీ కు సలహాలు చూచనలు ఇవ్వాలని మనవి. ఆకరిగా కాంగ్రెస్ పార్టీ కూడా గత బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వం వలె వ్యవహరిస్తే మాత్రం కాంగ్రెస్ పార్టీకే కాకుండా తెలంగాణ ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. కనుక ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా సత్వరమే ఉద్యమకారులకు అమరవీరులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తునికిపాటి చారీ

కుక్క సత్యం బోనగిరి నర్సింహారావు బోయిన మపల్లి రామంజ నేయులు వడ్యా రాజేష్ నాయక్ జంపాని అంజయని మిగడ రామారావు

మేరే నాగయ్య బోల్లికొండ వెంకన్న తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.



## ఫ్లైఓవర్ పనులు వెంటనే పూర్తి చేయాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని హైవేపై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చిట్యాల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 2024 జూలైలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, ఆరు నెలల్లో పనులు పూర్తి చేస్తామని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రకటించినప్పటికీ, రెండున్నరేళ్లు గడిచినా పనులు పూర్తికాలేదని ఆరోపించారు. పనులు ఆలస్యం కావడంతో చిట్యాల పట్టణంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి పట్టణ ప్రజల ఇబ్బందులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సింగల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి మరియు బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి , బొబ్బల శివశంకర్ రెడ్డి, జిట్టా బొందయ్య , స్థానిక 10వ వార్డు కౌన్సిలర్ నిమ్మనగొట్టి శ్రీను వాసు, 2వ వార్డ్ కౌన్సిలర్ ఎస్కే షబానా అజీముద్దీన్ ,కందాటి రమేష్ రెడ్డి ,ఆగు అశోక్ యాదవ్ కన్నెబోయిన శ్రీశైలం ,రుద్రవరం యాదయ్య, మారగోని రమేష్ ,నాళావతి కృష్ణ, ఆవుల ఆనంద్ ,జిట్ట శేఖర్,సాయి రెడ్డి ప్రతాపరెడ్డి ,పోకల రాములు, కునూర్ శంకర్ ,పాల కిష్టయ్య, రామగిరి జనార్దన్ రావు ,రుద్రారపు కృష్ణ, బాలు ,మాసపెల్లి వెంకన్న ,తోటకూరి అనిల్ రాగుల శివ ,ముజ్జు ,పో లాస్ కన్యాచారి ,చింతపల్లి ప్రవీణ్, ఐలాపూర్ నరేష్ ,బొడ్డుపల్లి శ్రీను, బొడ్డుపల్లి ఉపేందర్ ,సిలువేరు రిశ్వంత్ ,గూడ అఖిల్ ,బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు నోట్ బుక్ పెన్నుల పంపిణీ



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి బీసీ హాస్టల్ లో విద్యార్థులకు నోట్ బుక్స్. పెన్నులు పంపిణీ చేసిన పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ కాటశీ వెంకటేశం ఉప సర్పంచ్ ఓర్సు సైదులు హాస్టల్ వార్డెన్ విద్యార్థులతో కలిసి ఉదయం అల్పాహారాన్ని కూడా చేసినారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డి ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేయడానికి విద్యా శాఖను తనే స్వయంగా నిర్వహిస్తూ ఆహారం విషయంలో గాని పుస్తకాలు దుస్తుల విషయంలో రాజీ పడకుండా విద్యార్థులకు సకాలంలో అందజేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటుంది. నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం సహకారంతో హాస్టల్ వరకు సిసి రోడ్డు నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో 9వ వార్డు లో గత పది సంవత్సరాలుగా అండర్ డ్రైనేజ్ మ్యానువలను ఓపెన్ చేయకుండా అలాగే ఉండడం వలన ఆ వార్డులో సమస్య ఏర్పడింది ఈ విషయం తెలుసుకున్న 9వ వార్డు నెంబర్ మహంకాళి లింగస్వామి తన సొంత డబ్బులతో ట్యాంకర్లతో వాటర్ తెప్పించి మ్యానువల్ ఓపెన్ చేసి సమస్య ను పరిష్కరించారు ఈ కార్యక్రమంలో గోలి కిష్టయ్య రజక సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోలి నరేష్ వేషాల శంకరయ్య గుండ్లపల్లి మధు కంచుకోముల మనోజ్ తదితరులు పాల్గొన్నారు



## ఔషధాల కొనుగోళ్ల అవినీతిపై సమగ్ర విచారణకు పివైఎల్ డిమాండ్

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) గాంధీ ఆసుపత్రిలో స్థానిక కొనుగోళ్ల (లోకల్ పర్చేస్) పేరుతో 7 కోట్ల విలువైన ఔషధాలకు13 కోట్ల బిల్లులు పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఇలాంటి అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పివైఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు బి,ఎస్ కృష్ణ, కొల్లూరు భీమేష్ లు డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడిన వారిపై విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు ఒక ప్రకటనను విడుదల చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే ప్రతి రూపాయి ప్రజలు చెల్లించే పన్నుల సొమ్ము అని గుర్తుచేశారు. ఆ నిధులను పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని, కానీ ఆ నిధులను కొందరు అవినీతి అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందులు లేవని చెప్పి రోగులను బయట మెడికల్ షాపులకు పంపుతుంటే, మరోవైపు కోట్ల రూపాయల అవినీతి ఆరోపణలు వెలుగులోకి రావడం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు. వైద్యారోగ్య శాఖ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔషధాల కొనుగోళ్లు తెలంగాణ మెడికల్ సర్వీసెస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా పారదర్శక ఈ-టెండర్ విధానంలో జరగాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పరిమిత స్థాయిలో లోకల్ పర్చేస్ కు అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగే ప్రతి కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు, బ్యాచ్ నెంబర్లు, గడువు తేదీలు, స్టాక్ రిజిస్టర్ నిర్వహణ, ఆడిట్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి అధిక ధరలకు కొనుగోళ్లు, తప్పుడు బిల్లులు, నాసిరకం మందుల సరఫరా లేదా అవసరం లేని మందులను కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన బాధ్యులపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత కొద్ది రోజుల క్రితం ప్రోగ్రెసివ్ యూత్ లీగ్(పి,వై,ఎల్) అనేక సర్వేలు చేశామని ముఖ్యంగా పూర్తిస్థాయిలో మందులు ఇవ్వకుండా నామమంత్రంగా ఒకటి రెండు ఇస్తూ బయట ప్రైవేట్ మెడిసిన్ తీసుకోవాలని చెప్తున్నారు, ఎమర్జెన్సీ వార్డుల్లో ఏకంగా ప్రైవేట్ మెడిసిన్ అమ్ముతున్న పరిస్థితి గాంధీలో కనబడుతోంది. టాయిలెట్స్ నుండి మెదులుకొని ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తూ స్ట్రక్చర్ లు కూడా దొరకని దుస్థితి ఉంది అన్నారు. స్కానింగ్ సెంటర్ల ఎక్కువ సంఖ్యలో లేక ఎమర్జెన్సీ వచ్చిన పేషెంట్స్ రోజులు వెయిటింగ్ చేయాల్సి వస్తుంది. తక్షణమే ఈ సమస్యల పైన ప్రభుత్వం దృష్టి పెట్టాలని లేనియెడల ఉద్యమ కార్యచరణ తీసుకుంటామని డిమాండ్ చేశారు.



శంకర్పల్లిలో 18 గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన యువ శౌర్య సేన అధ్యక్షులు రవీందర్ యాదవ్ లంటూ,వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ కి మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అందజేత

## మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ ప్రశంసలు అందుకున్న యువ శౌర్య సేన

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకుని "శభాష్" అనిపించుకున్నారు యువ శౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ యాదవ్ లంటూ మరియు వైస్ ప్రెసిడెంట్ గంగాధర్. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, యువ శౌర్య సేన సామాజిక సేవా కార్యక్రమాలు, యువతలో చైతన్యం కల్పించే కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. అలాగే శంకర్పల్లికి 18 గిన్నిస్ వరల్డ్ రికార్డ్ రావడం శంకర్ పల్లికి గర్వకారణం అని ఆయన అన్నారు . భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. యువ శౌర్య సేన అధ్యక్షుడు రవీందర్ యాదవ్ లంటూ మాట్లాడుతూ, తమ సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రోత్సహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవ, యువత అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో యువ శౌర్య సేన ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు, అభిమానులు యువ శౌర్య సేన నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుండా గిరిక శేఖర్ అప్పా, రఘునందన్ రెడ్డి ,పర్వేద వార్డు నెంబర్ రవి, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి అప్పా, పర్వేద సేవా దల్ అధ్యక్షులు జగదీష్ ,

## కుమ్మర సంఘంలో కొత్త నాయకత్వానికి ఘన స్వాగతం

### పెబ్బేరులో కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించిన సంఘ సభ్యులు

**వనపర్తి జులై 17 క్రైమ్ మిర్రర్:** నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా కుమ్మర సంఘం నాయకులకు పెబ్బేరులో ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సూర్యవంశం పరుశరాముడు, జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గోవిందు, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు శేఖర్, యూత్ అధ్యక్షుడు సురేష్ లను మాజీ యూత్ గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్, బొడ్డుపల్లి రవి ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం. కుమ్మర సంఘం నాయకులు. సూర్యవంశం విష్ణు. ఊరుకొండ రాముడు. పానగల్ యూత్ అధ్యక్షుడు ఊరుకొండ ఆంజనేయులు. ఆధ్వర్యంలో శాలువలతో పూల బొకేతో ఘనంగా సన్మానించారు. సంఘం అభివృద్ధికి, కుమ్మర కుల సమస్యల పరిష్కారానికి నూతన నాయకత్వం కృషి చేయాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన నాయకులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కుమ్మర సంఘ సభ్యుల సంక్షేమం, హక్కుల సాధన, ఐక్యత కోసం నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సంఘం సభ్యులు పవన్, చిన్న, వాసు, శ్రీరాజ్, చింటూ, శేఖర్ . భాను ప్రకాష్ రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 18-7-2026


# బట్లపల్లిలో భూ పునఃసర్వేపై అవగాహన సదస్సు..

## పారదర్శకంగా సర్వే నిర్వహిస్తాం..రైతులు పూర్తి సహకారం అందించాలి..తహశీల్దార్ జక్కర్తి శ్రీనివాస్

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన, భూముల పునఃసర్వే కార్యక్రమంపై, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మర్రిగూడ మండలంలోని బట్లపల్లి గ్రామంలో, అధికారులు శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, జరిగిన ఈ కార్యక్రమంలో భూ పునఃసర్వే ప్రక్రియ, రైతుల బాధ్యతలు, ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలపై ప్రజలకు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ..బట్లపల్లి రెవెన్యూ పరిధిలో తెలంగాణ సర్వే, సరిహద్దుల చట్టం--1923లోని సెక్షన్--6(1) ప్రకారం, భూ పునఃసర్వే నిర్వహించేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఈ సర్వే పూర్తిగా క్షేత్రస్థాయి ధ్రువీకరణ విధానం ఆధారంగా నిర్వహించబడుతుందని తెలిపారు. రైతులే భూమి హద్దులు చూపించి నిర్ధారించుకోవాలని, పునఃసర్వే సమయంలో ప్రతి భూ యజమాని స్వయంగా, తమ భూమి వద్ద హాజరై, సంబంధిత రెవెన్యూ పత్రాలు సమర్పించి, భూమి హద్దులను స్పష్టంగా చూపించి నిర్ధారించుకోవాల్సిన బాధ్యత, వారిపైనే ఉంటుందని తహశీల్దార్ స్పష్టం చేశారు. అధికారులు అందించే సూచనలను పాటిస్తూ సహకరిస్తే భూ రికార్డులు శాశ్వతంగా స్పష్టతకు వస్తాయని తెలిపారు. మొదటి




దశలో బట్లపల్లి గ్రామ సరిహద్దులను నిర్ధారించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములు, గైరాన్ భూములు, ఇనాం భూములు, వక్ఫ్ భూములు, దేవాదాయ భూములు, అటవీ భూములు, చెరువులు, కుంటలు, వాగులు, రహదారులు, ఇతర భూములన్నింటినీ భూ కమతాల వారీగా, శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, రైతులు పూర్తిగా సహకరించాలని కోరారు.

**భూ కమతపటం, భూధార్ సంఖ్యతో ఆధునిక భూ రికార్డులు**

పునఃసర్వే అనంతరం, ప్రతి భూమికి భూ కమత పటం రూపొందించి, ప్రతి భూ కమతానికి ప్రత్యేక భూధార్ సంఖ్య కేటాయించనున్నట్లు తెలిపారు. దీనివల్ల భూ రికార్డులు పూర్తిగా ఆధునీకరించబడటంతో పాటు, భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**అభ్యంతరాలకు 60 రోజుల గడువు**

క్షేత్రస్థాయి ధ్రువీకరణ ఆధారంగా రూపొందించిన భూ కమత పటంపై, ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేయాలనుకుంటే సెక్షన్--9(2) ప్రకారం, నోటీసులు జారీ చేసి వాటిని స్వీకరిస్తామని తెలిపారు. అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరించిన అనంతరం రైతులకు భూధార్ సంఖ్య కేటాయించబడుతుందని చెప్పారు. భూ కమత పటంపై వచ్చిన అభ్యంతరాలను 60 రోజులలోపు పరిశీలించి, తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ భూ పునఃసర్వే కార్యక్రమం భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడంతో పాటు, భూ యాజమాన్యానికి సంబంధించిన వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా, కీలక అడుగుగా నిలుస్తుందని తహశీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, రైతులు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి, విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.సి. మున్నయ్య, గ్రామ సర్పంచ్ శిరసనవాడ బిక్షమయ్య, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### ఎల్నినో దృష్ట్యా వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించేలా అధికారులు కార్యాచరణ

### కూరగాయల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగు విస్తీర్ణాన్ని పెంచాలి

### ప్రతి ఏఈఓ కనీసం 50 ఎకరాల చొప్పున కూరగాయలు, పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాల సాగుకు రైతులను ప్రోత్సహించాలి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రస్తుత సీజన్‌లో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ తదితర అనుబంధ శాఖల అధికారులతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈ సీజన్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతోందని, భూగర్భ జలాలు క్రమంగా తగ్గుతున్నాయని, చెరువుల్లో కూడా తగినంత నీటి నిల్వలు లేవని అన్నారు. ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరమయ్యే వరి, పత్తి వంటి పంటల సాగును ప్రోత్సహించవద్దని, రైతులను పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే వరి సాగు విస్తీర్ణాన్ని కనీసం 25 శాతం మేర తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు వేసేలా మండలాల వారీగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించా లని సూచించారు. ఈ లక్ష్యం సాధించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఖమ్మం నగరానికి ప్రతిరోజూ అవసరమయ్యే కూరగాయల డిమాండ్ ఎంత



ఉంది, ప్రస్తుతం ఏ ప్రాంతాల నుంచి సరఫరా అవుతున్నాయి, జిల్లాలోని రైతుల ద్వారా ఆ అవసరాలను ఎంత మేర తీర్చవచ్చనే అంశాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కూరగాయల సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. తక్కువ నీటి అవసరమున్న పంటల సాగును రైతులు చేపట్టేలా ప్రోత్సహించాలని తెలిపారు. కోతుల బెడద తక్కువగా ఉండే పంటలను గుర్తించి వాటి సాగుపై రైతులకు సూచనలు అందించాలని, అవసరమైన నాణ్యమైన విత్తనాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) తన పరిధిలో కనీసం 50 ఎకరాల్లో కూరగాయలు, పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాల సాగుకు రైతులను ప్రోత్సహించి లక్ష్యాలను సాధించేందుకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా కాలువల క్రింద, బోరు బావుల క్రింద సాగు విస్తీర్ణం, భూగర్భ జలాల ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ఈ సమాచారాన్ని గ్రామస్థాయి వరకు రైతులకు చేరవేసి, నీటి లభ్యతను బట్టి ఏ పంటలు సాగు చేయాలో స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. సొంత బోరుబావి ఉన్న రైతులు కూడా సంవత్సరం మొత్తం సరిపడా నీటి లభ్యత ఉంటుందనే పూర్తి భరోసా ఉన్నప్పుడే వరి సాగు చేపట్టాలని, లేకపోతే మధ్యలో నీటి కొరత కారణంగా పంట నష్టపోయే ప్రమాదం ఉందని రైతులకు వివరించాలని సూచించారు. జిల్లాలో ఎరువుల నిల్వలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, తగిన పరిమాణంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి కొరత తలెత్తకుండా నిరంతరం నిల్వలను సమీక్షిస్తూ, జిల్లాలోని ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు అందేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, డిసిఓ గంగాధర్, ఉద్యానవన శాఖ అధికారి అనిత, మత్స్య, ఇతర వ్యవసాయ, ఉద్యానవన శాఖ డివిజన్, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రి వర్సిటీ పై బురద జల్లవద్దు

### పార్టీలకతీతం గా ఎం పీ లు విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్నారు

### కేంద్రం నుంచి 500 కోట్ల ప్రత్యేక పాకేజీ కి కృషి చేస్తున్నాం

### వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి అల్దాస్ జానయ్య.

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సైఫాబాద్ లోని కమ్యూనిటీ కళాశాల లో విలేఖరులతో మాట్లాడారు. విశ్వవిద్యాలయం బోధన సిబ్బంది ఏడవ వేతన సంఘ బకాయిల విషయం లో కొన్ని పత్రిక లలో పూర్తి అవాస్తవాలతో కూడిన కథనాలు రావడం చాలా దురదృష్టకరమని అన్నారు. 2016 నుంచి 2019 మధ్య కాలానికి సంబందించిన సుమారు 42 నెలలు బకాయిలు అంశాన్ని గత ప్రభుత్వం, యూనివర్సిటీ యాజమాన్యం పట్టించుకోలేదని అన్నారు. తాను వచ్చాక ఈ అంశం పై ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఐకార్ కొత్త డీజీ ఎం.ఎల్. జాట్ తో చర్చించానన్నారు. వాస్తవానికి ఈ బకాయిలు చెల్లింపు సాధ్యం కాదని 2024 మార్చి లో ఐకార్ స్పష్టం గా తెలియచేస్తూ




విశ్వవిద్యాలయానికి లేఖ రాసిందన్నారు. తెలంగాణ లోని ఏ విశ్వ విద్యాలయానికి ఏడవ వేతన సవరణ బకాయిలు రాలేదన్నారు. అయినా తాను ఎంపీ లు డాక్టర్ మల్లు రవి, కొండా విశ్వేశ్వర రెడ్డి, ఈటల రాజేందర్ తదితరుల సాయం తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ని కలిసి సుమారు 30 కోట్ల బకాయిలని విడుదల చేయించగలిగానని జానయ్య వివరించారు. ఎంపీ లు చాలా నిస్వార్థం గా తమకి సహకరించారని తెలిపారు. రిటైర్ అధ్యాపకులకి మొదట సుమారు పది కోట్ల రూపాయల బకాయిలు చెల్లించామన్నారు. అదే విధంగా అర్హత కల అధ్యాపకులందరికీ బకాయిలు చెల్లించామన్నారు. అయినా కొంతమంది రిటైర్ అధికారులు కావాలని బురద జల్లే ప్రయత్నం చేయడం చాలా దురదృష్టం అన్నారు. గత 14 ఏళ్ళు గా విశ్వవిద్యాలయానికి రెగ్యులర్ అధికారులు లేరని.. తాను బాధ్యతలు తీసుకున్న వెంటనే 8 మంది ఉన్నతాధికారులని నియమించానన్నారు. అలాగే అనేక సంస్కరణలు తీసుకొని రావడం వల్ల విశ్వవిద్యాలయం ర్యాంక్ 37 వ స్థానం నుంచి 19 వ ర్యాంక్ కి మెరుగు పడిందన్నారు. అదే విధంగా యూనివర్సిటీ కి 500 కోట్ల ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని, అందుకు ఎంపీ లు కూడా పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు. ఈ సమయం లో విశ్వవిద్యాలయం అభివృద్ధికి నిస్వార్థం గా సహకరిస్తున్న ఎం పీ లపై కొందరు బురద చల్లే కార్యక్రమం చేస్తూ తద్వారా విశ్వ విద్యాలయం అభివృద్ధికి ఆటంకం కలిగేలా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. గత యాజమాన్యం అనేక తప్పిదాలకి పాల్పడిందని, భూములని ఇష్టం వచ్చినట్లు లీజుకు ఇచ్చిందన్నారు. వాటిని వెనక్కి తీసుకుంటున్నామన్నారు. అలాగే గత యాజమాన్యం యూనివర్సిటీ ని సొసైటీ గా రిజిస్టర్ చేసిందని దాని కారణం గా ఇన్ కం టాక్స్ శాఖ 270 కోట్ల రూపాయలకి నోటీసులు జారీ చేసిందన్నారు. ఎం పీ ల సహకారం తో ఢిల్లీ స్థాయి లో సంప్రదింపులు జరిపి ఆ సమస్య ని పరిష్కారం చేసామన్నారు. గత యాజమాన్యం పై కేంద్ర ఆడిట్ అనేక అంశాలలో అభ్యంతరాలు తెలిపిందని అంశాలన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి కి సహకరిస్తున్న ఎం పీలని విశ్వ విద్యాలయ బోధన సిబ్బంది విశ్వవిద్యాలయానికి ఆహ్వానించి తగు విధంగా గౌరవిస్తారని తెలిపారు.

# విద్యార్థులతో జన్మదిన వేడుకలు



క్రైమ్ మిర్రర్ మిర్యాలగూడ , జూలై 17: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని ఎంపీపీఎస్ తుంగపాడులో శుక్రవారం విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రామానికి చెందిన మచ్చ శ్రీకాంత్ దంపతులు తమ కుమార్తె కీర్తి శ్రీ జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులందరికీ చికెన్‌తో కూడిన ప్రత్యేక భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించారు. శ్రీకాంత్ దంపతుల సేవాభావాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, మరెందరికో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. కీర్తి శ్రీకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె ఆయురారోగ్యాలు, విద్యాభివృద్ధి, సుఖసంతోషాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# అత్తాపూర్ హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష



**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో సంచలనం సృష్టించిన హత్య కేసులో నిందితుడికి కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. హైదరాబాద్‌లోని సంబంధిత న్యాయస్థానం నిందితుడు నిసార్ అహ్మద్‌ను దోషిగా తేల్చి జీవిత ఖైదుతో పాటు రూ.15 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. పోలీసుల వివరాల ప్రకారం, 2017 ఏప్రిల్ 24న మెహదీపట్నంలోని సాజిద్ రెసిడెన్సీలో అద్దె ఫ్లాట్‌లో తీవ్ర దుర్వాసన వస్తోందని సమాచారం అందడంతో ఫ్లాట్‌ను తెరిచి చూడగా, బెంగళూరుకు చెందిన నీసర్ అహ్మద్ మృతదేహం బాత్రూంలో కుళ్లిన స్థితిలో కనిపించింది. తలకు గాయాలు, మెడకు తాడు బిగించిన ఆనవాళ్లు గుర్తించిన పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వ్యాపార లావాదేవీల వివాదం కారణంగా నిసార్ అహ్మద్ హత్య చేసినట్లు దర్యాప్తులో తేలడంతో అతడిని అరెస్టు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం నిందితుడిని దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.15 వేల జరిమానా విధించింది. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అత్తాపూర్ పోలీసులు తీర్పును స్వాగతించారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం10లక్షల నజరానా ప్రకటించాలి

### ఆత్మకూరు(ఎం)పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు నేత



**ఆత్మకూరు(ఎం),జూలై17/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త , ఆత్మకూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏకగ్రీవంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం 10 లక్షల రూపాయలు నజరానా ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు . ఏకగ్రీవ సంఘాలకు నజరానా ప్రకటిస్తే చేనేత సహకార సంఘం పాలక మండలి సభ్యులు చేనేత సంఘం అభివృద్ధికి వినియోగిస్తారని అన్నారు . ఏకగ్రీవ చేనేత సంఘాలకు ప్రభుత్వం తరుపున నజరానా ఇప్పించే బాధ్యత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు .

# కోరటికల్ పల్లెపహాడు పారుపల్లి గ్రామాల్లో చట్టాలపై అవగాహన

### కలిపించిన ప్యారా లీగల్ అడ్వకేట్లు




**ఆత్మకూరు(ఎం),జూలై17/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశానుసారం మండల్ లీగల్ సర్వీస్ సౌజన్యంతో ఆత్మకూరు(ఎం)మండలంలోని కొరటికల్,పల్లెపహాడ్,పారుపల్లి గ్రామాలలో ప్యారా లీగల్ అడ్వకేట్లు ఐదుగురు ఆయాగ్రామాల సర్పంచుల అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు చట్టాలపైన అవగాహన కల్పించినారు. ఈ అవగాహన కార్యక్రమంలో కొరటికల్ సర్పంచ్ కట్టేకోల సుశీల హనుమంత్ గౌడ్,పల్లెపాడు సర్పంచ్ సుంకరి మంజుల పరుశురాములు,పారుపల్లి సర్పంచ్ దయ్యాల మాధవి శ్రీనివాస్,ఆయాగ్రామాల ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, పారా లీగల్ వాలంటరు ఎండి మౌలానా,తదితరులు,పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ లో మొక్కలు నాటిన చిట్టి చేతులు

## నేడు చెట్టు నాటుదాం ..

రేపటి కోసం పచ్చని భవిష్యత్తుని నిర్మిద్దాం..!!

అంటూ నినదించిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు.

ఆనంద ఉత్సవాలతో వన మహోత్సవ సంబురం

ఆకట్టుకున్న చిన్నారుల వనమహోత్సవ చైతన్య ర్యాలీ

హాజరైన కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారి రాధిక




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆవరణం శుక్రవారం చిట్టి చేతుల వన మహోత్సవ సంబరంలో మురిసిపోయింది. చిన్నారులు వనమహోత్సవ వేడుకను ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాల చిన్నారులు పాఠశాల మైదానంలో, రహదారులకు ఇరువైపులా పలు రకాల మొక్కలను నాటారు. నీడనిచ్చే మొక్కలు, పండ్ల మొక్కలు, అందంగా పూలతో ఉండే మొక్కలు, తదితర వివిధ రకాల మొక్కలను నగరంలోని వేరువేరు ప్రాంతాలలో నాటారు. మొక్కలతో నగరంలో పాఠశాల విద్యార్థులు వనమహోత్సవ చైతన్య ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి ప్రారంభమైన విద్యార్థులు ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారుల గుండా నిర్వహించి ప్రజలను వనమహోత్సవం గురించి చైతన్యపరిచారు. పాఠశాలలో మొక్కల ప్రయోజనాలను వివరిస్తూ ఇద్దరు విద్యార్థులు ప్రదర్శించిన లఘు నాటిక అందరిని ఆలోచింపజేసింది. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య వనమహోత్సవ ర్యాలీని ప్రారంభించగా ఖమ్మం కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారిని రాధిక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారిని రాధిక మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సంకల్పంతో నిర్వహించాలని కోరారు. మొక్కలు పెంచడం ద్వారా మనకు దీర్ఘకాలంగా ప్రాణవాయువు లభిస్తుందని పేర్కొన్నారు. స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు వనమహోత్సవాన్ని వేడుకోగా నిర్వహించడం ద్వారా ఇతర పాఠశాలల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్నామని, ఈ ప్రాంతంలోని పెరిగిన చెట్లు తమ పాఠశాల విద్యార్థులు గతంలో నాటిన మొక్కల వల్లనే ప్రయోజనం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి ముందు తమ పుట్టినరోజున తప్పనిసరిగా మొక్కలు నాటి పెంచాలని కోరారు. అనంతరం విద్యార్థులందరికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన డిఈవో వెంకటేశ్వర్లు

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్షాకోట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఈవో వెంకటేశ్వర్లు శుక్రవారం ఆయన సందర్శించి తనిఖీ చేశారు. బ్రేక్ ఫాస్ట్ ఎలా ఉంది, మధ్యాహ్న భోజనం, అలాగే విద్యార్థులకు నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు ఇచ్చారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న హెచ్‌ఎం కవిత పలు వివరాలను డీఈవోకు వివరించారు. 740 మంది విద్యార్థులకు గాను 9 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు అనుకూలంగా సరిపోను ఉపాధ్యాయులను కేటాయించాలని డిఈవోని కోరారు. అలాగే ఎంఈవో వెంకటేశంని ఉపాధ్యాయులను ఇవ్వాలని తెలియజేసింది. దీనికి స్పందించిన ఈడివో త్వరలో టీచర్లను అడ్జస్ట్మెంట్‌లో మీకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పీఎంశ్రీ ఎంపీపీఎస్ హైదర్షాకోట్ పాఠశాలలో 310 మంది విద్యార్థులకు ఏడుగురు ఉపాధ్యాయులు పని చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ కూడా విద్యార్థులు ఎక్కువ ఉండటం వల్ల నర్సింహ్మానాయక్ విద్యార్థులకు అనుకూలంగా ఇంకా టీచర్లను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నార్సింగిలో నూతన 315 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



గండిపేట(క్రైం మిర్రర్): నార్సింగి గ్రామంలోని మార్కెట్ కమిటీ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు, స్థానిక నేతలు కీలక అడుగు వేశారు. ప్రజల సౌకర్యార్థం మార్కెట్ కమిటీ సమీపంలో నూతనంగా 315 కెవి సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, కొత్త కేబుల్ లైన్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో లో-వోల్టేజ్, తరచూ ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయాలను గమనించిన క్యాతం అశోక్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి, నూతన ట్రాన్స్‌ఫార్మర్, ఆధునిక కేబుల్ లైన్లు మంజూరయ్యేలా ఆయన చేసిన కృషిని స్థానికులు ఎంతగానో అభినందించారు. ఈ కొత్త లైన్ల ఏర్పాటుతో భవిష్యత్తులో విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. పనులను పర్యవేక్షించి, విజయవంతంగా పూర్తి చేసిన విద్యుత్ శాఖ అధికారులు ఏఈ మణికంఠ, లైన్‌మెన్ మహమ్మద్ అబ్దుల్ ముధసిర్ , ఎం. మల్లేష్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సాంకేతిక వివరాలను పరిశీలించారు. ఈ నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను వేగంగా పరిష్కరించినందుకు స్థానిక ప్రజలు మరియు గ్రామ పెద్దలు క్యాతం అశోక్ యాదవ్ గారికి మరియు విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, ప్రారంభ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మాజీ ఎంపీటీసీ సంధ్యారామ్, జల్లి సాయిరాం ముదిరాజ్, మస్రత్, ఇండ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

### పరిగి బ్లాక్ టు అధ్యక్షులు కర్రే భరత్ కుమార్

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని పరిగి బ్లాక్ టు అధ్యక్షులు కుల్కచర్ల మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ సూచించారు. మహమ్మదాబాద్ మండలం గాదిరాల్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన హనుమయ్య శుక్రవారం అకాల మరణం చెందడం జరిగింది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న భరత్ కుమార్ అంత్యక్రియల నిమిత్తం 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి తెలియజేయడం జరిగింది. కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రె. ప్రకాష్ కుమార్, తుప్పలి చిన్న వెంకట్ రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు అమర వీరులకు సత్వరమే న్యాయం చేయాలి

### కేకే కమిటీకి వినతి పత్రం అందించిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ ఉద్యమకారులకు అమర వీరులకు సత్వరమే న్యాయం చేయాలని కేకే కమిటీకి వినతి పత్రం అందించిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న సాధారణ ప్రజలతో పాటు ఉద్యోగ పలు ఉద్యోగ కర్షక విద్యార్థి ఉద్యమ సంఘాల నాయకులు అందరి ఆకాంక్ష ఒక్కటే అందరు కూడా ఏకాభిప్రాయంతో చేస్తున్న డిమాండ్ కూడా ఒక్కటే. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ అమరవీరులకు కేకే కమిటీ సత్వర న్యాయం చేయాలి.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేసే విషయంలో నిర్లక్ష్యం వహించారు. ఏ కొందరికో న్యాయం చేసి చేతులు దులుపు కున్నారు. నిజంగా నిజమైన న్యాయ కల్పన భద్రత కల్పించడంలో కేసీఆర్ కాలక్షేప్ చేశారు. అందుకు తగ్గ ఫలితాన్ని అనుభవించారు. తెలంగాణ ఉద్యమకారులను అమర వీరులను గుర్తించడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎలాంటి కాలయాపన చేయకుండా ఈ విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు వెళ్లాలని ఉద్యమకారులను అమరవీరుల కుటుంబాలను గుర్తించడంలో స్పష్టమైన విధి విధానాలను రూపొందించి ఇప్పటికైనా న్యాయం చేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేకే కమిటీ ఉద్యమకారులను అమరవీరులను గుర్తించేందుకు ఒక నిర్దష్టమైన కార్యచరణను చేపట్టాలి. ఇలా చేయకుండా కేకే కమిటీ అందరిని పిలువడం అనేది కేవలం కాలక్షేపం చేసేందుకే అని పలువురు అనుమాన పడుతున్నా సమయంలో వీటన్నిటిని బ్రేక్ చేసి ఆ నాడు పని చేసిన ఉద్యమకారుల నాయకులను ఆయా సంఘాలను పిలిపించి మాట్లాడితే మంచి పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఉద్యమ సంఘాలు ఉద్యమ నాయకులు చేపట్టిన వివిధ కార్యక్రమాలకు ఈ సంఘాలు మద్దతు పలికాయి.అదే విధంగా సకల జనులు ఇందులో పాల్గొన్నారు. వారి పాత్ర అంతవరకే పరిమితం. గతంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంపై శ్రీక్రిష్ణ కమిటీని నియమిస్తే ఆ కమిటీ నిధుల విషయంలో న్యాయం చేయలేదు. ఇప్పుడు కేకే కమిటీ కూడా శ్రీ క్రిష్ణ కమిటీ వలే వ్యవహరించకుండా అన్ని రకాలు గా ఆలో చించాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తెలంగాణ ఉద్యమకారులు అమరవీరుల కుటుంబాలు నిర్వహించిన పాత్ర అందరికి తెలిసిందే. ఆలస్యంగా సుమారు రెండున్నర సంవత్సరాల అనంతరం ఏర్పాటు చేసిన కేకే కమిటీ ఇంకా ఆలస్యం చేస్తే మరో సారి అన్యాయమే జరుగుతుంది. కాబట్టి సత్వరం మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్ని అమలు చేయాలన్నారు.

**తెలంగాణ ఉద్యమకారుల ప్రధాన డిమాండ్స్**

తెలంగాణ ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు 25 వేల రూపాయల పింఛన్లను 250 గజాల ఇంటి స్థలాన్ని హెల్త్ కార్డులను ఐడీ కార్డులను ఉచిత బస్సు పాసులను అందజేయాలి. ఫ్యూచర్ సిటీలో ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలి. ఉద్యమకారులకు ప్రత్యేకమైన హాస్పటల్ నిర్మాణం చేపట్టాలి. హామీలపై హామీలు గుప్పించి పది సంవత్సరాల కాలం పాటు తన పాలనలో ఆశలు కల్పించి నమ్మక ద్రోహానికి పాల్పడ్డ కేసీఆర్ వలె కేకే కమిటీ పనిచేయకుండ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్ని అమలు చేసే విషయంలో నిర్ధిష్ట విధానాలు రూపొందించి ముఖ్యమైన డిమాండ్లను అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలి. అలా కాకుండా కేకే కమిటీ కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఔనత్యన్ని పెంపొందించే విధంగా చేపడుతున్న కార్యచరణను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధైర్యంగా నిర్ణయం తీసుకోవాలి. లేని పక్షంలో గత కేసీఆర్ ప్రభుత్వాని పట్టిన గతి నేటి కాగ్రెస్ ప్రభుత్వానికి పడుతుంది. కేకే కమిటీ వ్యవహార పై కాంగ్రెస్ పార్టీ అదిష్టానం కూడా ద-ష్టి సారించి, కేకే కమిటీ కు సలహాలు చూచనలు ఇవ్వాలని మనవి. ఆకరిగా కాంగ్రెస్ పార్టీ కూడా గత బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వం వలె వ్యవహరిస్తే మాత్రం కాంగ్రెస్ పార్టీకే కాకుండా తెలంగాణ ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. కనుక ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా సత్వరమే ఉద్యమకారులకు అమరవీరులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తునికిపాటి చారీకుక్క సత్యం బోనగిరి నర్సింహారావు బోయిన మపల్లి రామంజ నేయులు వద్యా రాజేష్ నాయక్ జంపాని అంజయని మిగడ రామారావు మేరే నాగయ్య బోల్లికొండ వెంకన్న తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలి

### సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య

### ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు





**ఆత్మకూరు(ఎం),జూలై 17/క్రైమ్ మిర్రర్:** విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు. రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సుకి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, ఏజిపి సుక్క శ్రావణ్ లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టాల మీద అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా విద్యాహక్కు చట్టం, బాల కార్మిక చట్టాలు, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, మన చుట్టుపక్కల మన దృష్టికి వచ్చే బాల్య వివాహాలు, ఫోక్సో చట్టాలు, తదితర విషయాలపై అందరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఎవరు కూడా చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దని సూచించారు. ప్రతి పాఠశాలలో చట్టాలకి సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని అందులో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు. విద్యార్థులకి ఎలాంటి అసౌకర్యాలు, సమస్యలు వచ్చిన స్థానిక పోలీస్ స్టేషన్ లో గాని, మండల న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గానీ తీసుకువచ్చి పరిష్కారం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేందర్ రెడ్డి, లీగల్ సర్వీసెస్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, అధ్యాపకులు శేషా చారి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎండి జరీనా, ఎన్.విజయ, కె.శ్రీలక్ష్మి,బి.నాగమణి,ఎండి. అజీజ్,ఎండి.రహిమున్నీసా, ఓఎస్ లు ఆర్.రవి, చక్రపాణి, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జల సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి..

### ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి.



కేశంపేట (క్రైమ్ మిర్రర్):ప్రజలు నీటిని సంరక్షించి ప్రతి గ్రామాన్ని నీటి భద్రత కలిగిన గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు,జిల్లా కలెక్టర్ సూచనల మేరకు "జల సంరక్షణ -- మన సంరక్షణ" కార్యక్రమం పై మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత, ప్రతి పొలానికి ఒక పంట కుంట, ప్రతి గ్రామానికి ఒక ఊటకుంట నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అన్ని గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి గ్రామస్తులను రైతులను యువజన సంఘాలను మహిళా సంఘాలను స్వయం సహాయక సంఘాలను నీటి సంఘాలను భాగస్వాములను చేస్తూ గ్రామానికి అవసరమైన జల సంరక్షణ పనులను గుర్తించి సమగ్ర ప్రణాళికలు రూపొందించనున్నారు.గ్రామసభల్లో గుర్తించిన పనులను వీబీజీ రామ్ జీ పథకం ద్వారా ఆయా శాఖల సహకారంతో పనులు చేపడతామన్నారు.భవిష్యత్తులో గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడకుండా, భూగర్భ జలాలను పెంపొందించి, రైతులకు సాగునీటి తాగు నీటి ఇబ్బందులు ఏర్పడకుండా జల సంరక్షణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని అధికారులను ఇబ్బందులు తలెత్తకుండా జల సంరక్షణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దయానంద్,అసిస్టెంట్ ప్రాజెక్టు,ప్రోగ్రామింగ్ అధికారి అజీజ్ అహ్మద్,టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎం,సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈసీ వాగులో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా..
# నిద్రావస్థలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని పలు గ్రామాల గుండా ప్రవహించే ఈసీ వాగు అక్రమ ఇసుక రవాణాకు కేంద్రంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాగు నుంచి యథేచ్ఛగా ఇసుకను తవ్వి, సమీప ప్రాంతాల్లో డంపింగ్ యార్డులుగా నిల్వ చేసి రాత్రి వేళల్లో ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో వాగు ఒడ్డున భారీగా ఇసుక నిల్వలు ఏర్పాటు చేసినప్పటికీ, వాటిపై రెవెన్యూ, గనుల శాఖ, పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అక్రమ రవాణా బహిరంగంగానే కొనసాగుతున్నా సంబంధిత శాఖలు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, పగటి సమయంలో



వాగు నుంచి ఇసుకను తవ్వి డంపింగ్ యార్డుల్లో నిల్వ చేసి, రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం వాటిల్లడంతో పాటు సహజ వనరులు వేగంగా కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈసీ వాగులో ఇసుక మితిమీరిన స్థాయిలో తొలగిపోవడంతో భూగర్భ జలాల మట్టం క్రమంగా పడిపోతోందని వాగు పరిసర గ్రామాల ప్రజలు చెబుతున్నారు. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలపై జిల్లా అధికారులు వెంటనే ప్రత్యేక దృష్టి సారించి, డంపింగ్ కేంద్రాలపై దాడులు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఈసీ వాగులో అక్రమ తవ్వకాలను పూర్తిగా అరికట్టి సహజ వనరులను పరిరక్షించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహేశ్వరం నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా : కేఎల్ఆర్

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) జిహెచ్ఎంసి లో విలీనమైన శివారు మున్సిపాలిటీల్లోని కాలనీలు, పల్లెల సమస్యలను తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో కేఎల్ఆర్ తో డాక్టర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి సురేష్ రెడ్డి భేటీ అయ్యి సరూర్ నగర్, డాక్టర్ కాలనీ డివిజన్లలో డ్రైనేజీ, సీసీ కెమెరాలు, తాగునీటి సమస్యలు, రోడ్ల మరమ్మత్తులు చేయించాలని కోరారు. భగత్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ సహా పలువురు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వచ్చేలా చూడాలని కిచ్చెన్నగారికి విజ్ఞప్తి చేశారు. మీర్ పేట, జిల్లెలగూడ, ప్రశాంతిహిల్స్ కాలనీల్లో సీసీ రోడ్లు



లేక కాలనీవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామిడి గోపాల్ రెడ్డి కేఎల్ఆర్ దృష్టికి తెచ్చారు. అల్మాస్ గూడ కాలనీల్లో నెలకొన్న సమస్యలపై పలు కాలనీ అధ్యక్షులు, కమిటీ సభ్యులతో కలిసి హస్తం పార్టీ నేత నవారు మల్లారెడ్డి కిచ్చెన్నగారిని కలిసి వినతి పత్రాలు అందజేశారు. దశాబ్దాలుగా నివాసం ఉంటున్నా కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలను గత పాలకులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న కాలనీల్లోని సమస్యలు తీర్చేందుకు అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటించాలని లక్ష్మారెడ్డి కోరారు. ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి సమస్యలు లేని కాలనీలుగా తీర్చేందుకు కృషి చేస్తామని కేఎల్ఆర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

## నార్సింగి సర్కిల్‌లో నేడు, రేపు ప్రత్యేక ఎస్ఐఆర్ శిబిరాలు

### ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి బీఎల్వోలకు అందజేయాలని డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి విజ్ఞప్తి

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు, జిల్లా ఎన్నికల అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు నార్సింగి సర్కిల్ పరిధిలో జూలై 18, 19 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ , ఏఈఆర్వో లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ రెండు రోజుల పాటు బీఎల్వోలు, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, సందేహాల నివృత్తి, అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నారు. మణికొండ జెడ్పిహెచ్ఎస్, పుప్పాలగూడ ఎంపీపీఎస్, చిత్రపురి హెచ్ఐజీ, నెన్నాంపూర్ కమ్యూనిటీహాల్, ఎన్‌సీసీ మైహోమ్స్?, మణికొండ పాత మున్సిపల్ కార్యాలయం, కోకాపేట రాజపుష్పా అట్రియా, మంచిరేవుల వార్డు



కార్యాలయం, కోకాపేట గ్రామ పంచాయతీలలో కేంద్రాలు ఉంటాయన్నారు. ఇప్పటికే ఎన్యూమరేషన్ ఫారాలు పొందిన ఓటర్లు వాటిని పూర్తిస్థాయిలో నింపి ఈ రెడు రోజులల్లోనే సంబంధిత బీఎల్వోలకు అందజేయాలని అధికారులు కోరారు. ఫారాల భర్తీ లేదా ఇతర సందేహాలు ఉన్న వారు నార్సింగి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్? డెస్క్?ను సంప్రదించి వెంటనే ఫారాలు సమర్పించడం ద్వారా ఆన్‌లైన్ డిజిటలైజేషన్ ప్రక్రియకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, ఇతర రంగాల్లో పని చేసే వారు, సాధారణ ప్రజలు ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చివరి తేదీ వరకు వేచి ఉండకుండా తమ ఎన్యూమరేషన్ ఫారాలను త్వరగా సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ సమర్థవంతంగా పూర్తి చేయడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## వెంకటేశ్వర కాలనీలో వీధి దీపాల మరమ్మతు

### విద్యుత్ శాఖ అధికారులకు కాలనీవాసుల కృతజ్ఞతలు

**గండిపేట(క్రైం మిర్రర్):** వెంకటేశ్వర కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న వీధి దీపాల సమస్యను త్వరితగతిన పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు కాలనీ సంక్షేమ సంఘం, స్థానిక నివాసితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెంకటేశ్వర కాలనీలో గత కొంతకాలంగా వీధి దీపాలు సరిగ్గా వెలగకపోవడం వల్ల రాత్రి వేళల్లో స్థానికులు, మహిళలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చీకటి కారణంగా కాలనీలో భద్రతపై ఆందోళన చెందుతూ, సమస్యను పరిష్కరించాలని



కాలనీవాసులు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకున్న విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించారు. కాలనీలో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి, పాడైపోయిన లైట్లకు మరమ్మతులు నిర్వహించారు. మరమ్మతులు పూర్తి చేసిన లైట్లను తిరిగి విద్యుత్ స్తంభాలకు అమర్చి, కాలనీ అంతటా మళ్లీ వెలుగులు నింపారు. అధికారులు చూపిన చొరవ, సత్వర స్పందన పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. వీధి దీపాలు మళ్లీ వెలగడంతో కాలనీలో రాత్రిపూట చీకటి సమస్య తొలిగిపోయిందని, ఇప్పుడు చాలా సురక్షితమైన వాతావరణం ఏర్పడిందని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం శ్రమిస్తున్న విద్యుత్ శాఖాధికారులకు కాలనీ వాసులందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతా అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో విద్యుత్ దీపాల పునరుద్ధరణను పర్యవేక్షించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో స్థానిక ప్రముఖులు ఎ. బాబురావు , గణేష్ గౌడ్ , గోపాల్ రెడ్డి , రాజీవన్ రెడ్డి , దివాకర్ గారు తదితరులు పాల్గొన్నారు.

--

## సరూర్‌నగర్ యువ సంగ్రామ సదస్సును జయప్రదం చేయాలి

### కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసగించి ముప్పుతిప్పలు పెడుతుందని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ అన్నారు. ఛలో సరూర్‌నగర్ యువ సంగ్రామ సదస్సుకు యువత పెద్ద ఎత్తున




హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాబుల్‌రెడ్డినగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరూర్‌నగర్ వేదికగా యువతకు ఆశలు చూపిన కాంగ్రెస్ నేడు ఆ హామీల అమలుపై ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ నాయకులు తెలంగాణ యువతకు సమాధానం చెప్పాలన్నారు. 2023 మే 8న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో యూత్ డిక్లరేషన్ పేరుతో నిర్వహించిన సభలో ప్రియాంక గాంధీ తెలంగాణ యువతకు పలు కీలక హామీలు ఇచ్చారన్నారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చచేస్తామని, ఉద్యోగం వచ్చే వరకు అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు 4 వేల నిరుద్యోగ భృతి, ప్రతి జిల్లాలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు, ఉన్నత విద్య కోసం వడ్డీ లేని రుణాలు, ఉన్నత విద్య అభ్యసిస్తున్న యువతకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేస్తామని నమ్మించి యువతను మోసం చేసిందన్నారు. సరూర్‌నగర్ వేదికగా యువతకు ఆకాశాన్నంటే హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అదే యువతకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం ఎందుకు మౌనం పాటిస్తుందని నిలదీశారు. తెలంగాణ యువతను ఆశలతో నింపి, నేడు వారి ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఉండటం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిదర్శనం అని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రభుత్వ బాధ్యత తెలంగాణ యువత ఆశలను నెరవేర్చడంలో ప్రభుత్వం ఎక్కడ ఉందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలన్నారు. ఇచ్చిన హామీల అమలు స్థితిపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. జూలై 18న భారత రాష్ట్ర సమితి కార్యనిర్వహణ అధ్యక్షులు కేటి రామారావు ఆధ్వర్యంలో సరూర్‌నగర్ స్టేడియంలో యువత తరపున ప్రశ్నించే సభ నిర్వహిస్తున్నామన్నారు. యూత్ డిక్లరేషన్ పేరుతో ప్రకటించిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గొంతును వినిపించాలి అని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు నోముల రాముయాదవ్, కొంపల్లి జగదీష్, గంజి రాజు, సామ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రదీప్

# అనుబంధం

**ఆత్మకూరు(ఎం), జూలై17/క్రైమ్ మిర్రర్:** వారానికి ఒకసారి పెరిగిన గోళ్లను కత్తిరిస్తాం. కానీ మనలో నిశ్శబ్దంగా పెరుగుతున్న అహంకారాన్ని ఎందుకు కత్తిరించుకోము? నెలకు ఒకసారి జుట్టుకు రంగు వేస్తాం.కానీ ప్రేమ కోసం ఎదురుచూస్తున్న అమ్మానాన్నల హృదయాలకు ప్రేమ రంగుని ఎందుకు అద్దము? ఇంట్లో దుమ్ము పడితే వెంటనే శుభ్రం చేస్తాం.కానీ బంధాల మధ్య పేరుకుపోయిన అపార్థాలనే దుమ్మును ఎందుకు తుడిచివేయము? చిరిగిన బట్టలను జాగ్రత్తగా కుట్టుకుంటాం. కానీ మన మాటలతో చిరిగిపోయిన మనసులను ఎందుకు మళ్లీ కుట్టి కలుపుకోము?గడియారం సమయం తప్పితే వెంటనే సరిచేస్తాం. కానీ మన వల్ల దూరమైన బంధాలను సరిచేయడానికి ఎందుకు ఒక్క అడుగు ముందుకు వేయము? రోజూ మొక్కలకు నీళ్లు పోస్తాం. కానీ ప్రేమ కోసం ఎదురుచూస్తున్న మనుషులకు రెండు ఆప్యాయమైన మాటలు చెప్పడానికి ఎందుకు వెనుకాడతాము?నేస్తమా ఒకటి బాగా గుర్తుపెట్టుకో ఈ జీవితంలో మనం వదిలి వెళ్లేది డబ్బు కాదు.ఇళ్లు కాదు. ఆస్తులు కాదు.మన గురించి ఎదుటి వారి హృదయంలో మనం మిగిల్చిన ప్రేమ మాత్రమే మన అంత్యక్రియల రోజు మన బ్యాంకు బ్యాలెన్స్ ఏడవదు.మన ఇల్లు ఏడవదు.మన కారు ఏడవదు.మన కోసం నిజంగా కన్నీరు పెట్టేది.మనం ప్రేమించిన మనుషులే.మనల్ని ప్రేమించిన హృదయాలే.! అందుకే అహంకారాన్ని తగ్గించుకుందాం.అపార్థాలను తొలగిద్దాం.క్షమించడాన్ని నేర్చుకుందాం.ప్రేమను పంచుదాం.ఎందుకంటే ఒకరోజు మనం ఉండకపోవచ్చు కానీ మన ప్రేమ,మన మంచితనం,మన జ్ఞాపకాలు మాత్రం ఎవరో ఒకరి హృదయంలో శాశ్వతంగా జీవిస్తాయి.!"మనిషి చనిపోయిన తర్వాత శ్మశానానికి వెళ్తాడు.కానీ ప్రేమతో బ్రతికిన మనిషి మాత్రం ఎన్నో హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతాడు." అలాంటి జీవితాన్ని ఆ భగవంతుడు ప్రతి ఒక్కరికి ప్రసాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.అంటున్న వలిశెట్టి లక్ష్మీ శేఖర్.

## రిపోర్టర్ నరేష్ కుమారుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీజేఏ అధ్యక్షుడు శానూర్ బాబా



**ఆత్మకూరు(ఎం),జులై 17/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల నవ తెలంగాణ రిపోర్టర్ పుల్లే నరేష్ యాదవ్ కుమారుడు జస్వంత్ యాదవ్ మొదటి జన్మదిన వేడుకలకు తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ షానూర్ బాబా హాజరై కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు సుర్పంగ శ్రీనివాస్, చందు, విక్రం, రమేష్, స్వామి, నాగరాజు, పరశు రాములు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులతో శుభ్రత పనులు

### వర్కర్ ఇష్టారాజ్యంపై విమర్శలు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ హాస్టల్లోని వర్కర్ తన ఇష్టానుసారం వ్యవహరిస్తూ తను చేసే పనులను కూడా విద్యార్థులతో చేయించడం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివరాల లోకి వెళ్తే నూతనకల్ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో ఒక అవుట్సోర్సింగ్ వర్కర్ విద్యార్థులతో గదుల శుభ్రత పనులు చేయిస్తున్నారు.



హాస్టల్‌లో విధులు నిర్వహించాల్సిన సిబ్బంది ఉన్నప్పటికీ, గదులు, ప్రాంగణం, తదితర ప్రాంతాలను విద్యార్థుల చేత శుభ్రం చేయిస్తున్నట్లు సమాచారం. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాల్సిన సమయంలో వారితో ఇలాంటి పనులు చేయించడం తగదని పలువురు తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్‌లో పనిచేసే ఓ వర్కర్ తన బాధ్యతలను నిర్లక్ష్యం చేస్తూ, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికితీయడంతో పాటు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే హాస్టల్‌లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి, వారి విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరుతున్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం... సేవా దృక్పథంతో పని చేయాలి

## నూతన ఆర్‌టీవోలకు డైరెక్టర్ అభిలాష్ బిస్త్





**గండిపేట(క్రైం మిర్రర్):** రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయాలంటే టెక్నాలజీ ఆధారిత ఎన్‌ఫోర్స్‌మెంట్, సమర్ధవంతమైన అమలు, ప్రజల్లో అవగాహన అనే మూడు అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ పేర్కొన్నారు. తెలంగాణ రవాణా శాఖకు చెందిన ముగ్గురు రీజినల్ ట్రాన్స్‌ఫోర్ట్ ఆఫీసర్ల(ఆర్‌టీవోలు) కోసం అకాడమీలో మే 18వ తేదీ నుంచి ఈ నెల 17వ తేదీ వరకు నిర్వహించిన రెండు నెలల ఇండక్షన్ ట్రై నింగ్ ప్రోగ్రామ్ ముగింపు సందర్భంగా శుక్రవారం అకాడమీ ఏకాశిల భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన వాలెడిక్టరీ సెరిమనీలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ట్రాన్స్‌ఫోర్ట్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ కమిషనర్ సి.రమేష్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. శిక్షణను పూర్తి చేసిన డి.జగదీష్, పి.ఋషిరెడ్డి, చై సాయి చరణ్‌కు డైరెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష్ బిస్త్ మాట్లాడుతూ యూనిఫాం సర్వీస్‌లో ప్రతి నిర్ణయం ప్రజల ప్రాణాలకు, భద్రతకు సంబంధించినదని అన్నారు. అందుకే లా, ప్రొసీజర్, మోటర్ వెహికల్స్ యాక్ట్, రూలై ?స్ప పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని సూచించారు. దేశంలో ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొంటూ, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో పోలీస్ శాఖతో పాటు ట్రాన్స్‌ఫోర్ట్ డిపార్ట్‌మెంట్ బాధ్యత కూడా అత్యంత కీలకమని తెలిపారు. 90 శాతం ప్రమాదాలు ఉద్దేశపూర్వకంగా జరగవు, అయితే సమర్ధవంతమైన చెకింగ్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ, డ్రై వింగ్ లైసెన్స్‌ల మంజూరులో నాణ్యతను పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అనే మూడు స్తంభాలపై దష్టి సారించి, టెక్నాలజీని వినియోగిస్తూ స్మార్ట్‌గా పని చేస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆమె సూచించారు. అకాడమీలో పొందిన శిక్షణ భవిష్యత్తులో ప్రజలకు మరింత బాధ్యతాయుతమైన, సమర్ధవంతమైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అడిషనల్ కమిషనర్ సి.రమేష్ మాట్లాడుతూ గతంలో అకాడమీలో 92 మంది ఏఎంవీఐలు, అనంతరం 15 మంది రెండో బ్యాచ్ ఏఎంవీఐలకు అందించిన శిక్షణ ఫీల్డ్‌లో ఎంతో ఉపయోగపడిందని, పోలీసు శాఖతో సమన్వయంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు దోహదపడిందని తెలిపారు. అదే విధంగా ఈ ముగ్గురు ఆర్‌టీవోలు కూడా ఈ శిక్షణ ద్వారా మోటర్ వెహికల్స్ యాక్ట్, చట్టపరమైన అంశాలు, అమలు విధానాలపై సమగ్ర అవగాహన పొందారని, అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన ముగ్గురు ఆర్‌టీవోలు మాట్లాడుతూ ఈ ఇండక్షన్ ట్రై నింగ్ తమలో సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు, క్రమ శిక్షణ, ప్రజా సేవ పట్ల అంకితభావాన్ని మరింత పెంపొందించిందని తెలిపారు. ముఖ్యంగా అవుట్ డోర్ ట్రై నింగ్, ఫిజికల్ ఫిట్‌నెస్ కార్యక్రమాలు తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు. ఈ ముగింపు సమావేశంలో కోర్సు కోఆర్డినేటర్ వేమా శ్రీనివాసరెడ్డి రెండు నెలల శిక్షణ గురించి వివరించారు. ఔట్ డోర్ ఏడి రాంబాబు రెండు నెలల శిక్షణ విజయవంతం కావటానికి సహకరించిన అధికారులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ చేతన, కవిత, వెంకటేశ్వర్లు, శ్రీరామమూర్తి, కెఆర్‌కె ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, ఆర్‌టివో రఘునాథ్‌గౌడ్, ఎంవిఐ, అకాడమీ, ట్రాన్స్‌ఫోర్ట్ శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎస్సై గా శోభన్ బాబు



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు ఎస్సై గా విధులు నిర్వర్తించిన ఇరుగు రవి కుమార్ బదిలీపై తిప్పర్తి వెళ్ళారు.గుండాల పీఎస్ నుండి బదిలీపై మునుగోడు కు వచ్చిన ఎస్సై ఏం శోభన్ బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు..పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## హిమాయత్ సాగర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గండిపేట(క్రైం మిర్రర్): హిమాయత్ సాగర్ చెరువులో ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఆర్‌జీఐఏ పోలీసులు తెలిపారు. ప్రమాదవశాత్తు నీళ్లలో పడి ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం... శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో డయల్ 100 ద్వారా పోలీసులకు రాజేంద్రనగర్ పరిధిలోని చెన్నమ్మ హోటల్ దగ్గర గల మస్జిద్ వెనుక వైపున ఉన్న హిమాయత్ సాగర్ నీటిలో ఒక శవం పడి ఉన్నట్లు స్థానికులు గమనించి సమాచారం ఇచ్చారు. ఆర్‌జీఐఏ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నీటిలో వెల్లకిలా పడి ఉన్న మృతదేహాన్ని వెలికితీసి చూడగా, మృతుడి వయస్సు సుమారు 40 నుండి 45 సంవత్సరాలు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. శవం బాగా కుళ్ళిపోయి ఉండటాన్ని బట్టి, సదరు వ్యక్తి దాదాపు 7 నుండి 10 రోజుల క్రితమే చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. సదరు వ్యక్తి చేపలు పట్టడానికి వచ్చి ప్రమాదవశాత్తు నీటిలో పడి మునిగిపోయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మృతుడి వద్ద అతని గుర్తింపును తెలిపే ఎలాంటి ఆధారాలు లభించలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. గుర్తుతెలియని ఆ శవాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం, భద్రపరచడానికి ఉస్మానియా హాస్పిటల్ మార్చురీకి తరలించారు. ఎవరైనా పై శవాన్ని గుర్తుపడితే, వెంటనే ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్ సంప్రదించాల్సిందిగా పోలీసులు విజ్ఞప్తి చేశారు

## నార్సింగి పోలీస్ స్టేషన్‌కు నూతన సిఐగా విష్ణువర్ధన్ రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్ గా విష్ణువర్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన సిఐ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని తెలిపారు. ముఖ్యంగా మహిళల రక్షణకు, ఐటీ కారిడార్ పరిసర ప్రాంతాలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, డ్రగ్స్, గంజాయి వంటి నిషేధిత పదార్థాల విక్రేతలపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పిస్తామని చెప్పారు. కార్యాలయానికి వచ్చే బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని, పోలీస్ సిబ్బంది అంతా సమన్వయంతో పనిచేసి నార్సింగి పరిధిని ప్రశాంతంగా ఉంచేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు నూతన సిఐ విష్ణువర్ధన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. భూముల రీ సర్వేకు సహకరించాలి

## గ్రామసభల్లో రైతులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆర్డీవో విజ్ఞప్తి



క్రైమ్ మిర్రర్ మిర్యాలగూడ, జూలై 17: భూముల రీ సర్వే కార్యక్రమానికి రైతులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఆర్డీవో రమణారెడ్డి కోరారు. శుక్రవారం దామరచర్ల మండలం నర్సాపూర్, అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో వారు పాల్గొన్నారు. అనంతరం ఎంపీయూపీఎస్ పాఠశాలలో భూముల రీ సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భూముల రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ అధికారులు, సిబ్బంది నిర్వహించే సర్వేకు అవసరమైన సమాచారం అందించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంలింగయ్య, స్కైల్యాబ్ నాయక్, రవితేజ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ప్రజల ప్రేమ మరువలేనిది..

### అందరికీ ధన్యవాదాలు తెలిపిన ఎస్ఐ ఇరుగు రవి



లిక్రైమ్ మిర్రర్, మునుగోడు: మునుగోడు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన కాలంలో తనకు సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులకు మరియు అన్ని వర్గాల ప్రజలకు ఎస్ఐ లిఇరుగు రవిలి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మునుగోడులో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించారని అన్నారు. పోలీసు అధికారిగా తనకు అప్పగించిన బాధ్యతలను రాజ్యాంగబద్ధంగా, నిబద్ధతతో, నిష్పాక్షికంగా నిర్వర్తించేందుకు ఎల్లప్పుడూ కృషి చేశానని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసం, ప్రజాప్రతినిధుల సహకారం, అధికార యంత్రాంగం సమన్వయం, అన్ని వర్గాల మద్దతుతో మునుగోడులో శాంతి భద్రతలను సమర్థవంతంగా కొనసాగించగలిగామని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, మునుగోడు ప్రజలు తనపై చూపిన ప్రేమ, ఆదరణ, అభిమానాన్ని జీవితాంతం మరువలేనని భావోద్వేగంగా పేర్కొన్నారు. మునుగోడు ప్రజలతో ఏర్పడిన అనుబంధం తనకు ఎల్లప్పుడూ ప్రత్యేకంగా నిలిచిపోతుందని, భవిష్యత్తులో కూడా ప్రజాసేవ పట్ల అదే నిబద్ధతతో పనిచేస్తానని ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.

## రైస్ మిల్లు కాలుష్యంతో ప్రజల ఇబ్బంది

### ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రైస్ మిల్లును మూసేయించాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు



**క్రైమ్ మిర్రర్ , గరిడేపల్లి :** గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం గ్రామ సమీపంలో జాతీయ రహదారిని 167 ను ఆనుకొని ఉన్న శ్రీ విజయ్ చందర్ రైస్ మిల్ వలన వచ్చే దుమ్ము, ధూళి ,వరి పొట్టు కళ్లలో పడటం కారణంగా వాహనాలపై వెళ్లే ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతూ, క్షతగాత్రులై వికలాంగులు అవుచున్నందున అధికారులు ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని ఆ రైస్ మిల్ ను మూసేయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని గానుగబండ గ్రామంలో శుక్రవారం జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రైస్ మిల్లు నిర్మాణంలో సరియైన నాణ్యతా ప్రమాణాలు పాటించకపోగా చుట్టూ కనీసం రక్షణ గోడ కూడా కట్టలేదన్నారు. ఇప్పటికే రెండు, మూడు అత్యంత ప్రమాదాలు జరిగాయన్నారు. మిల్లుకు అమర్చిన ఇనుప రేకులపై ఎటువంటి రక్షణ గోడ కట్టకపోవడంతో అవి రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులపై పడి కాళ్ళు, చేతులు విరిగి గాయాల పాలై అదృష్టవషత్తు ప్రాణాలతో బయటపడ్డ సందర్భాలు ఉన్నాయన్నారు. అయినా ఈ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గాయపడ్డ క్షతగాత్రులను పరామర్శించాలనే సోయి లేకుండా ప్రవర్తించడం బాధాకరమన్నారు. నిబంధనలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ నడుపుతున్న ఈ మిల్లుపై అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రజల ప్రాణాల కంటే మిల్లు విలువైనదేమీ కాదని అందుకే అధికారులు స్పందించి వెంటనే రైస్ మిల్లును మూసేయించడంతో పాటు మిల్లు అనుమతులు రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, గోధుమల ఈశ్వర చారి, పంగ సైదులు, షేక్ నబి సాహెబ్, సోమయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఓటును కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ బిఎల్‌ఏ లదే..

### సర్ పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి..

### పండితాపురం గ్రామంలో సర్ పై అవగాహన సదస్సులో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సర్ పై బీఎల్ఏ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కోసం నిర్వహించిన ఓటర్ల సవరణ అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్లు నమోదు తొలగింపులపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సర్ కార్యక్రమంలో ఓటర్ జాబితా సవరణలు కొత్త ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు తొలగింపులు తదితర అంశాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ కు లౌకికవాదానికి అనుకూలంగా ఉండే ఓట్లు తొలగించేందుకు బిజెపి కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు..బీఎల్ఏ లు కీలకంగా వ్యవహరించాలన్నారు..అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడటం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, పండితాపురం సర్పంచ్ అనురాధ, మద్దినేని రమేష్, ఉపసర్పంచ్ మల్లికార్జున్, మండలం బిసి సెల్ అధ్యక్షులు చల్లమల్లయ్య , డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు, జనరల్ సెక్రటరీ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి కే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ మురళీ కృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు,బి కే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం మల్కాజిగిరి లో స్నేహితుల మధ్యలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి కృష్ణ యాదవ్ కేక్ కట్ చేసి స్నేహితులకు తినిపించారు. స్నేహితుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పుట్టినరోజు వేడుకల్లో పవన్ ముదిరాజ్, మధు రెడ్డి, సూర్య ప్రకాష్ అశోక్ రాజేష్ చారి కిరణ్ బాబు అంజి యాదవ్ అనంత్ యాదవ్ రాకేష్ నీంకార్ శశికాంత్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.